# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 26, మే 2025 | 16 పేజీలు






## ప్రశాంతంగా గ్రామ పాలన అధికారుల పరీక్ష

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్గొండ. ప్రభాతవార్త. మే 25
ఆదివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని నాగార్జున కళాశాలలో నిర్వహించిన గ్రామ పాలన అధికారుల పరీక్ష ప్రశాంతంగా ముగిసింది.

2వ పేజీలో..




## యువత ఎదురు చూపులు
# ఇంకెన్నాళ్లు?

- గ్రామాల్లో కనిపించని కెసిఆర్ స్పోర్ట్స్ కిట్లు
- గత అధికారులు, ప్రజా ప్రతినిధుల నిరక్ష్యానికి అంతేలేదు
- ఏ గ్రామంలో చూసినా ఇదే తంతు..
- ఈ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తే యువతకు మంచి భవిష్యత్

### బోర్డులకే పరిమితమైన క్రీడా ప్రాంగణాలు

మునుగోడు, ప్రభాతవార్త
గ్రామీణ క్రీడలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో 2022లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాలలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటుకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే.. కానీ నల్లగొండ జిల్లా మునుగోడు మండలంలో క్రీడా ప్రాంగణాలు బోర్డులకే పరిమితమై దర్శనమిస్తున్నాయి. లక్షల రూపాయలను ఖర్చు చేసిన యువతకు మాత్రం ఉపయోగం లేకుండా పోయింది. గత నాలుగేళ్లుగా గ్రామీణ యువత ఆశలు ఎదురుచూపుల్లోనే కనుమరుగవుతున్న అధికారులు, ప్రజా ప్రతినిధులకు మాత్రం అంతులేని నిరక్ష్యం చూపుతున్నారని మండలంలోని యువత ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు కోసం

2వ పేజీలో..



కాగితాలపైనే ఫిట్‌నెస్‌లు
చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం
ప్రమాదాలు జరిగితే బాధ్యులెవ్వరు
అప్రమత్తం కాకపోతే పెను ప్రమాదాలు..

## బడి బస్సులు..
# భద్రమేనా?

2 లో..

### కాలం చెల్లిన వాహనాల్లో చెక్కర్లు

ప్రభాతవార్త - భువనగిరి
పాఠశాలలు పున ప్రారంభం కానున్న నేపథ్యంలో బడి బస్సులను తప్పని సరిగ్గా సామధ్య పరీక్షలు(ఫిట్‌నెస్) తీసుకోవాలని రోడ్డు రవాణా శాఖా అధికారులు చెబుతున్నారు. బస్సుల్లో ప్రయాణించే బడి పిల్లల రక్షణను దృష్టిలో పెట్టుకుని ప్రైవేటు విద్యా సంస్థల నిర్వాహకులు తమ బడి బస్సులను పాఠశాలల

కురుస్తున్న వర్షాలతో
రైతుల కళ్లల్లో ఆనందం
దుక్కులు దున్నుతున్న రైతులు
భవిష్యత్తు పంటలపై ఆశలు
మంచి దిగుబడులు వస్తాయన్న ఆశాభావం



వివరాలు 9 లో..

## విత్తనాలు వేయడానికి..
# రైతులు సిద్ధం

**చండూరు రూరల్, ప్రభాతవార్త:**
రోహిణీ కార్తె రావడంతో మబ్బులు పట్టి వర్షాలు కురవడంతో రైతుల కళ్లలో ఆనందోత్సవాలు వెల్లివిరుస్తున్నాయి. ఎన్నో రోజులుగా ఎండవేడికి విలవిలలాడుతున్న పంటపొలాలు ఇప్పుడు చినుకు పడుతుండటంతో పల్లె ప్రజలు, రైతులు చిరునవ్వులతో ఉన్నారు. రైతులందరూ ట్రాక్టర్‌ల సహాయంతో దుక్కులు దన్నిస్తున్నారు. కొంతమంది రైతులు ఇప్పటికే విత్తనాలు వేయడానికి సిద్ధంగా ఉన్నారు. మరికొంతమంది వర్షాలుపెద్దగా పడితే విత్తేటం దుక సిద్ధంగా ఉన్నారు. ఈసారి ఋతుపవనాలు మామూలుకంటే ముందే రావడం, వర్షాలు కురుస్తుండటంతో రైతులు విత్తనషాపుల

## పారిశుధ్య కార్మికుల ఆరోగ్యంపై..
# ఫోకస్

### ఆరోగ్య పరిరక్షణ చర్యలు

- సఫాయిమిత్ర సురక్ష అమలుపై కేంద్రం దృష్టి
- ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన
- సంవత్సరంలో రెండుసార్లు వైద్య పరీక్షలు
- ఇక వీధి వ్యాపారులకు క్రెడిట్ కార్డులు
- మార్గదర్శకాల కోసం ఎదురుచూపులు
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 19 మున్సిపాలిటీలు

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)
మున్సిపాలిటీల పరిధిలో పారిశుధ్య కార్మికులు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివి. వేతనాలు చెల్లిస్తున్నప్పటికీ



2వ పేజీలో..



## మున్సిపాలిటీల పారిశుధ్య కార్మికుల ఆరోగ్యంపై ఫోకస్

**(మొదటి పేజీ తరువాయి..)**

మున్సిపాలిటీలలో ఎన్ని సమస్యలు ఉంటాయో తెలిసిందే. జనాభా అధికంగా ఉండటము రహదారులన్నీ చెత్తతో నిండితే శుభ్రపరచడం చెత్తను ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డ్ లకు తరలించటం తదితర సేవలను పారిశుద్ధ్య కార్మికులు మున్సిపాలిటీల పరిధిలో ప్రజలకు అందిస్తున్నారు. నిత్యం పారిశుద్ధ్య పనులపై దృష్టి సారిస్తూ అందరూ ఆరోగ్యంగా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అపరిశుభ్రత నెలకొంటే లేనిపోని రోగాలు వచ్చే అవకాశం ఉంటుంది. ఈ క్రమంలోనే పారిశుద్ధ్య కార్మికులు చెత్త తొలగించే విషయంలో శుభ్రతను నెలకొల్పే విషయంలో అందిస్తున్న సర్వీసు ఎనలేనిది. చేసే పని ఎంతో కఠినమైనప్పటికీ పారిశుద్ధ్య కార్మికులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పనిచేస్తూ విధి నిర్వహణలో భాగంగా తడి, పొడి చెత్త లను సేకరించి డంపింగ్ యార్డ్కు తరలిస్తూ తమ వంతు బాధ్యతలను నిర్వర్తిస్తూ ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షిస్తున్నారు. వారి సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వము పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణపై దృష్టి సారించింది. వారు అనారోగ్యం బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండేలా రక్షణ చర్యలు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వము పూనుకుంది. స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్ర మంలో భాగంగా సఫాయి మిత్ర సురక్ష ప్రవేశొ ఎట్టి అమలు చేసేందుకు కేంద్ర ప్రభు త్వము నిర్ణయించింది. వైద్య శిబిరాలను మున్సి పాలిటీల పరిధిలో ఏర్పాటు చేసి ఆరోగ్య పరి రక్షణ కిట్లు అందజేయాలని నిర్ణయించారు. గ్రామాల్లో పారిశుధ్యం నివారించాలంటే ఎంత కష్టమవుతుందో అందరికీ తెలిసిందే. కాల్వలను శుభ్రం చేయటం చెత్తకుప్పలు తొలగించటం అంతర్గత రహదారులను ఊడవటం, మున్సిపాలిటీల పరిధిలో నిర్వహించాల్సి న విధులన్నీ బాధ్యతాయుతంగా చేస్తున్నారు. దీంతో పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చేలా ప్రణాళిక రూపొందించారు. పిఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా వర్తింపజేసేలా చర్యలు తీసుకుంటున్నారు. గతంలో లబ్ధి చేసేందుకు చర్యలు తీసుకున్న ప్పటికీ పూర్తిస్థాయిలో అమలు జరగలేదు. ఆరోగ్య సంరక్షణ సదుపాయాలు సరిగా అంద లేదు. సౌకర్యాలు అన్ని పారిశుధ్య కార్మికులకు అందించే విధంగా కేంద్ర ప్రభుత్వము ఆదేశాలు మరో మారు జారీ చేసింది. సఫాయిమిత్ర సురక్ష పథకాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు నిర్ణయించింది. పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య సంరక్షణలో భాగంగా ఆరు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వము ఆదేశించింది. అనారోగ్యంగా ఉంటే మెరుగైన వైద్యము అందేలా చర్యలు తీసుకో వాలని సూచించింది. దగ్గరలోని ఆసుపత్రులను సంప్రదించి వైద్య సేవలు అందించేలా చూడాలని పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లాలో ఐదు మున్సి పాలిటీలు ఉన్నాయి. సూర్యాపేట, కోదాడ, తిరు మలగిరి, హుజూర్నగర్, నేరేడుచర్ల మున్సి పాలిటీలు ఉన్నాయి. ఈ మున్సిపాలి టీలలో 550 మంది వరకు పారిశుద్ధ్య కార్మికులు పనిచేస్తున్నారు. వీరందరి ఆరోగ్య సంరక్షణ ప్రభుత్వ ధ్యేయం. మున్సిపాలిటీల పరిధిలో వైద్య శిబిరాలు నిర్వహించేటప్పుడు స్థానిక వైద్యశాఖ స్వచ్ఛంద సంస్థల సహకారంతో నిర్వహించాలని సూచించారు. సాధారణ వైద్యాన్ని స్థానికంగానే అందించేలా మరి వ్యాధి తీవ్రత ఎక్కువైతే హైద రాబాదు తరలించాలని నిర్ణయించారు. పారిశుధ్య కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నదే సఫా యిమిత్ర సురక్ష లక్ష్యం. వర్షాకాలం వచ్చిందంటే పారిశుద్ధ్య సమస్య తీవ్ర మోతుంది. సీజనల్ వ్యాధులు ప్రభలుతాయి. ఈ క్రమంలో పారి శుధ్య కార్మికులు సమస్యల పరిష్కారానికి తీవ్రం గా కృషి చేయాల్సి వస్తుంది. వర్షాకాలంలో ఎదు రయ్యే ఇబ్బందులను తట్టుకునేందుకు గాను కార్మికులకు ఆరోగ్య రక్షణ కిట్లు ఇవ్వనున్నారు. అంటు వ్యాధులు అరికట్టడానికి తీసుకోవలసిన ఆరోగ్య జాగ్రత్తలు ఎలా పాటించాలో అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నారు. పారిశుధ్య కార్మికులకు గ్లౌజులు, కాళ్లకు పొడవాటి బూట్లు, తల రక్షణకు హెల్మెట్ ఇవ్వనున్నారు. ఆరు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించి అనారోగ్యానికి గురికాకుండా చూస్తారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 19 మున్సిపాలిటీలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వము సఫాయిమిత్ర సురక్ష ప్రవేశపెట్టినందున పకడ్బందీగా అమలు చేయనున్నారు. సూర్యాపేట జిల్లాలో ఐదు మున్సిపాలిటీలు, నల్లగొండ జిల్లా లో 8 మున్సిపాలిటీలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 6 మున్సిపాలిటీలు ఉన్నాయి. ఆయా మున్సిపాలిటీలలో కూడా పారిశుధ్య కార్మికుల ఆరోగ్య రక్షణ విషయంలో జాగ్రత్తలు తీసుకొని సఫాయిమిత్ర సురక్ష పథకాన్ని అమలు చేయనున్నారు. ఇది ఇలా ఉండగా వీధి వ్యాపారులను ఆదుకునేందుకు కూడా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. చిన్న మొత్తంలో రుణాలను ప్రస్తుతము అందిస్తుంది. వడ్డీ నుంచి విముక్తి కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వము 2020 జూన్లో ప్రధానమంత్రి ఆత్మనిర్భర్ నిధి యోజన ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద మున్సిపాలిటీల పరిధిలో వీధి వ్యాపారులకు తొలి విడత 10 వేల రూపా యలు, రెండో విడత 20వేల రూపా యలు, మూడో విడత 50వేల రూపాయల చొప్పున రుణాలు ఇచ్చింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 19 మున్సిపాలిటీలలో పరిధిలో వీధి వ్యాపా రులు రుణాలు పొందారు. ఈ పథకానికి ఐదు సంవత్సరాలు నిండడంతో కేంద్రం రుణాల మం జూరు తాత్కాలికంగా నిలిపివేసినట్లు మెప్మా అధికారులు అంటున్నారు. రుణాల ప్రక్రియను నిలిపివేసిన కేంద్రం గత ఏడాది డిసెంబర్లో వెబ్సై ట్ మూసివేసింది. క్రమంలో ఆత్మనిర్భర్ నిధి పథకం కింద క్రెడిట్ కార్డులు ఇచ్చేందుకు నిర్ణయించారు. అయితే మున్సిపాలిటీల పరిధి లోని వీధి వ్యాపారులు బ్యాంకులకు ప్రతినెల సకా లంలో వాయిదాలు చెల్లించిన వారిని గుర్తిస్తారు. నాలుగో విడత కింద ప్రారంభిం చనున్న ఆత్మ నిర్భర్ నిధి క్రెడిట్ కార్డులు పంపిణీ చేస్తారు. క్రెడిట్ కార్డు రుణ పరిమితి విలువ ఎన్ని వేలు ఉంటుంది అనే విషయమై స్పష్టత రాలేదు. కేంద్ర ప్రభుత్వము స్పష్టత ఇవ్వాల్సి ఉంది. వీధి వ్యాపారులు తమకు అవ సరం ఉన్నప్పుడే క్రెడిట్ కార్డు ద్వారా కావలసిన పైకాన్ని డ్రా చేసుకునే అవకాశం ఉంటుంది. నెల రోజుల వ్యవధిలో తిరిగి చెల్లించాలి. అవసర మనుకుంటే తిరిగి క్రెడిట్ కార్డు ద్వారా పైకం తీసుకోవచ్చు. మార్గదర్శకాల కోసం మున్సిపల్ అధికారులు ఎదురుచూస్తున్నారు. సూర్యాపేట మున్సిపాలి టీలో 5276 వీధి వ్యాపారులు కోదాడ మున్సి పాలిటీలో 33 02 మంది ఉసుర్నగర్ మున్సి పాలిటీ పరిధిలో 1720 మంది తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో 931 మంది నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో 693 మంది వీధి వ్యాపారులు ఉన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా వీధి వ్యాపారులకు క్రెడిట్ కార్డులకు సంబంధించి మార్గదర్శకాలను కేంద్ర ప్రభు త్వం ఎప్పుడు విడుదల చేస్తుందని ఎదురుచూస్తున్నారు.

## బడి బస్సులు భద్రమేనా..?

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రారంభోత్సవాలకు ముందే ఫిట్నెస్ తీసుకోవాల్సి ఉంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 71 మండలాల పరిధిలో సుమారుగా 3460 పాఠశాలలు ఉన్నాయి. ఇందులో అనేక మండలాల్లో ప్రైవేటు పాఠశాలలు రోజు రోజుకు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. కానీ కొన్ని ప్రైవేటు విద్యా సంస్థల యజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలకు లోబడి పాఠశాలలను నిర్వహిం చడమే కాకుండా మౌళిక సదుపాయాలను కల్పిస్తుంటే మరికొన్ని పాఠశాలల నిర్వాహకులు మాత్రం నిబంధనలను గాలికి వదిలేస్తున్నారు. కాలం చెల్లిన డొక్కు బస్సులతోనే కొన్ని పాఠశాలల నిర్వాహకులు వివిధ గ్రామాల నుంచి విద్యార్థులను తీసుకొస్తున్న సంఘటనలు లేకపోలేదు. ప్రధానంగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో చౌటప్పల్, పోచంపల్లి, భువనగిరి, తుర్కపల్లి, యాదగిరిగుట్ట, ఆలేరు, రామన్నపేట తదితర మండలాల్లోని కొన్ని ప్రైవేటు పాఠశాలల నిర్వాహకులు మొక్కుబడిగా సంబంధిత అధికారులచే తనిఖీలు చేయించుకుని ఫిట్నెస్ సక్రమంగానే ఉన్నాయని మమా అనిపించుకుంటున్న ఆరోపణలు లేకపోలేదు. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో పాఠశాలల నిర్వాహణకు సుమారుగా 2400 వాహనాలు అందులో ఇప్పటి వరకు 400 వాహనాలకు ఫిట్నెస్ పరీక్షలు చేయించుకున్నారు. మరో 2 వేల వాహనాలు రోడ్డు రవాణా అధికారులచే ఫిట్నెస్ పరీక్షలు చేయించుకోవాల్సి నట్లు తెలుస్తుంది. చేతులు కాలాకా ఆకులు పట్టుకున్న చందనంగా అధికారులు వ్యవహారించకుండా విద్యా సంస్థల ప్రారంభోత్సవాలకు ముందే పాఠశాలలకు విద్యార్థులను తరలించే బస్సులు ఫిట్నెస్గా ఉండేలా సంబంధిత అధికారులు దృష్టి సారించాల్సి న అవసరం ఎంతైనా ఉంది.

### నిబంధనలు భేఖాతర్..

యాదాద్రి భువనగిరి జిల్లాలో చాలా పాఠశాలల్లో విద్యార్థులను తరలించే స్కూల్ బస్సులు కండీషన్గా లేనట్లు తెలుస్తుంది. రవాణా శాఖ అధికారులు నిబంధనలను భే ఖాతర్ చేస్తూ గత ఏడాది కొన్ని పాఠశాలల నిర్వాహకులు దర్జాగా బస్సులు నడిపారన్న ఆరోపణలు లేకపోలేదు. ఇటీవల ఓ ప్రైవేటు పాఠశాలకు చెందిన బస్సు చౌటుప్పల్ పట్టణంలోని సర్వీసు రోడ్డులో ఒక్క సారిగా నిల్చిపోయింది. బస్సు మొరాయించడంతో గత్యంతరం లేక బస్సులోని చిన్నారులే కిందికి దిగి డక్కా కొట్టుకుని పాఠశాలకు వెళ్లిన సంఘటన పాఠకులకు తెలిసిందే. పాఠశాలల ప్రారంభోత్సవ సమయం దగ్గర పడుతున్న తరుణంలో పాఠశాలల నిర్వాహకులు హాడా హుడిగా తనిఖీలు చేయించుకుని సర్టిఫికేట్లు పొందుతున్నారన్న ఆరోపణలు లేకపోలేదు.

### పాటించాల్సిన నిబంధనలు..

మోటార్ వాహణ చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్, పర్మిట్, ఫిట్నెస్ సర్టిఫికేట్, పొల్యూషన్ పన్ను చెల్లింపు సర్టిఫికేట్తో పాటు డ్రైవర్లకు తప్పని సరిగ్గా లైసెన్సు కలిగి ఉండాలి. డ్రైవర్కు 60 ఏళ్లకు మించరాదు. ప్రతి బస్సులో విద్యార్థులకు సహాయకులు ఉండాలి. అద్దాలకు గ్రిల్స్ అమర్చాలి. పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించరాదు. బస్సులకు తప్పని సరిగ్గా పసుపు రంగు వేయడంతో పాటు సదరు బస్సులకు పాఠశాల పేరు, సెల్ఫోన్ నెంబర్, పూర్తి చిరునామా, బస్సు ఎడమవైపు కనిపించేలా ఉండాలి. బస్సు కిటికీలకు మధ్య లోహపు కడ్డీలు అమర్చాలి. బ్రేకుల లోపం తెలిపే ఎరుపు ఇండికేట్ ఉండాలి. బస్సులకు పవర్ స్టేరింగ్, డ్యాష్ ప్యానల్ బోర్డులో ఎడమ, కుడి, ఇండికేటర్లు తప్పని సరిగ్గా ఉండాలి. వెనుక దారి కనిపించేలా అద్దం. బస్సులో కూర్చున్న విద్యార్థుల కదలికలు కల్పించేలా అంతర్గతంగా ప్రత్యేక అద్దాలను ఏర్పాటు చేయించాలి.

### కొరవడిన పర్యవేక్షణ..

నిబంధనలను తుంగలో తొక్కుతూ కాగితాలు లేకుండా డొక్కు బస్సులను నడుపుతున్న నిర్వాహకులపై కొరడా ఝులిపించాల్సి న ఆ శాఖా అధికారుల పర్యవేక్షణ కొట్టొచ్చినట్లుగా కన్పిస్తుంది. వాస్తవంగా పాఠశాలకు విద్యార్థులను తరలించాల్సి న బస్సులను సెలవు దినాల్లో దర్జాగా కొంత మంది ప్రైవేటు పాఠశాలల నిర్వాహకులు ప్రైవేటు ట్రావెల్ ఏజెన్సీని తలపించే తరహాలో అధికారుల కండ్ల ముందే దర్జాగా బస్సులను నడుపుతున్నారని ఇటీవల యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని తుర్కపల్లి మండల ట్రావెల్ ఏజెన్సీ నిర్వాహకులు ఆ శాఖా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం గమనార్హం.



## యువత ఎదురుచూపులు ఇంకెన్నాళ్లు..?

**(మొదటి పేజీ తరువాయి..)**

ఎన్ఆర్ఈజీఎస్ నిధులు మంజూరు చేయగా గ్రామపంచాయతీ కార్యదర్శులు సర్పంచ్ లకు తొత్తులుగా మారి నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. క్రీడా ప్రాంగణాలు బోర్డులు, చుట్టూ ఫెన్సింగ్, గేట్లను ఏర్పాటు చేసి లక్షల రూపాయలను దండుకున్నారు. ఏ గ్రామంలో చూసిన గ్రామ శివారు, స్మశాన వాటికల దగ్గర అలాగే చెరువులు కుంటల దగ్గరలోని క్రీడా ప్రాంగణాలను ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించి అధికారులు చేతులు దులుపుకున్నారని తెలుస్తుంది. సర్పంచులు చేసిన అభివృద్ధి పనులు నాణ్యత లేకుండా ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరించారు. కనీసం స్థలం లేకుండానే బోర్డులు ఏర్పాటు చేసి డబ్బులు డ్రా చేసిన సంఘటనలు కనిపిస్తున్నాయి. అంతేకాకుండా కొన్ని గ్రామాలలో బోర్డులు సైతం కనిపించకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తున్నా అధికారులు మాత్రం కన్నులుండి చూడలేని కాబోదులుగా మారారని యువత మండిపడుతున్నారు. మండల కేంద్రంలోని వివిధ వెంచర్లలో క్రీడా ప్రాంగణాల బోర్డులను ఏర్పాటు చేసి గాలికి వదిలేశారు. వినియోగంలోకి తీసుకురాకపోవడంతో ఆకతాయిలకు అడ్డగా మారి క్రీడా ప్రాంగణాల బోర్డులను నేలమట్టం చేసిన సంఘటనలు కనిపిస్తున్నాయి. ఆటల కోసం ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన క్రీడా పరికరాలు కనుమరుగయ్యాయని యువత అధికారులపై మండిపడుతున్నారు. గతంలో గ్రామ పంచాయతీలకు 20వేల రూపాయల విలువ గల కెసిఆర్ స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. కానీ ఆ కిట్లను సర్పంచులు తమ దగ్గర వ్యక్తులకు కట్టబెట్టినట్లు మండలంలో విమర్శలు ఉన్నాయి. కొన్ని గ్రామపంచాయతీలలో స్పోర్ట్స్ కిట్లు యువతకు అందించకుండా కార్యాలయ గదిలో పక్కన పడేసిన దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలపై ప్రత్యేక దృష్టి సారిస్తే యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందని గ్రామీణ యువత ఆశిస్తున్నారు. క్రీడా ప్రాంగణాల కోసం ప్రత్యేక నిధులు కేటాయించి అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ప్రశాంతంగా గ్రామ పాలన అధికారుల పరీక్ష

**(మొదటి పేజీ తరువాయి..)**



పరీక్ష ప్రారంభమైన వెంటనే జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఇన్చార్జి అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్ కలిసి గ్రామ పాలనాధికారుల పరీక్షను తనిఖీ చేశారు . పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటిండెంట్ ఇన్విజిలేటర్లతో పరీక్ష తీరు తెన్నులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా పరీక్షకు హాజరైన వారు, గైర్హాజరైన వారి వివరాలను, పరీక్షా కేంద్రంలో ఏర్పాటు చేసిన సౌకర్యాలు, బందోబస్తు ,తదితర అన్ని అంశాలను పరిశీలించారు. కాగా నల్గొండ జిల్లా నుండి గ్రామ పాలన అధికారుల పరీక్షకు 276 మంది హాజరు కావలసి ఉండగా 241 మంది పరీక్షకు హాజరయ్యారు. 35 మంది పరీక్షకు గైర్హాజరైనట్లు కలెక్టర్ తెలిపారు . గ్రామ పాలనాధికారుల పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని ,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదని ఆమె తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అధనపు కలెక్టర్ ,గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, తహసిల్దార్ హరిబాబు, తదితరులు ఉన్నారు.

# పరువు ప్రతిష్టలకు భంగం కలిగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటా.

**కోదాడ, మే 25 ప్రభాతవార్త:**

ఉన్నత స్థానంలో ఉన్న తన పరువు ప్రతిష్టలను భంగం కలిగించేందుకు కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా వ్యవహరిస్తున్నారని కోదాడ ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ దశరథ అన్నారు. ఆదివారం స్థానిక పెరిక హాస్టల్ లో కుటుంబ సభ్యులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తన తండ్రి తావుర్య సవతి తల్లి బుజ్జమ్మ లను తాను అన్ని రకాలుగా చూసుకుంటున్నానని అన్నారు. తన బావ లకావత్ సైదా ఉన్నత స్థానంలో ఉన్న తనపై ఈర్షద్వేషాలతో తల్లిదండ్రులతో తనపై ఆరోపణలు చేస్తున్నాడు అన్నారు. దుబ్బ తండాలో తాను ఎవరి భూములు అమ్ముకోలేదని



తన కష్టార్జితంతో సంపాదించిన భూమిని మాత్రమే అమ్ముకున్నానని అన్నారు. కుటుంబ సభ్యుల అభివృద్ధికి ఎంతో తోడ్పాటును అందించానన్నారు. ప్రస్తుతం తన తండ్రితో ఆరోపణలు చేయించిన తన పిన్ని బుజ్జమ్మ సొంత తల్లి కాదని అయినా నేను ఏనాడు సవతి తల్లి ఉద్దేశంతో చూడలేదని కన్న తల్లిగానే భావించానని ఆవేదన వ్యక్తం చేశారు. బాల్యంలోనే తల్లిని కోల్పోయిన తాను గిరిజన సంక్షేమ హాస్టల్లో చదువుకొని అనేక కష్టాలు పడి డాక్టర్ కోర్సు పూర్తి చేసి నేడు ఈ ఉన్నత స్థాయికి ఎదిగానని, అయినప్పటికీ తల్లిదండ్రులు అంటే గౌరవమే అన్నారు. ఇప్పటికైనా తన తల్లిదండ్రులు తన వద్దకు వస్తే వారి సంరక్షణ బాధ్యతగా భావించి చూసుకుంటానన్నారు. సమాజంలో తనను ద్రోహిగా చిత్రీకరించే విధంగా ఆరోపణలు చేస్తూ సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటా అన్నారు. వాస్తవాలపై దుబ్బ తండాలో సైతం విచారణకు సిద్ధమేనని వెల్లడించారు.

# భారత ఆత్మగౌరవాన్ని ట్రంప్ ముందు తాకట్టు పెట్టిన మోడీ

**ఆలేరు మే 25 ప్రభాతవార్త**

భారత ఆత్మగౌరాన్ని ట్రంపు ముందు నరేంద్ర మోడీ తాకట్టు పెట్టారని ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్ల్యు జాతీయ నాయకులు వి. సంధ్య అన్నారు. ఆదివారం ఆలేరు మండలం గుండ్ల గూడెం గ్రామం లో కే బి ఆర్ గార్డెన్ లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సదస్సు జిల్లా కార్యదర్శి ఆర్ జనార్ధన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంకు హాజరై ఆమె మాట్లాడుతూ. ప్రహల్గాం కాశ్మీర్లోయని చూడడానికి వెళ్లిన 4000 మంది పర్యాటకులకి రక్షణ కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం ఎందుకు అలసత్వం వహించిందని, పహల్గాం ఘటనలో 26 మందిని చంపిన ఉగ్రవాదులు దేశం దాటి వెళ్తుంటే రక్షణ శాఖ ఏం చేసిందని, ఇది కేంద్ర ప్రభుత్వ వైఫల్యమే అని, దాని తర్వాత ఈ వైఫల్యాన్ని కప్పిపుచ్చడం కోసం యుద్ధం చేస్తామని, పాకిస్తాన్ ని లేకుండా చేస్తామని, దేశం మొత్తాన్ని యుద్ధం పేరుతో అల్లకల్లోలానికి గురిచేస్తే, ఈ దేశంలో ఉన్న ప్రజా స్వామిక



వాదులు శాంతికాముకులు యుద్ధమనేది ఇరువైపులా నష్టం చేస్తుందని యుద్ధం చేయడమనే నిర్ణయం మానుకోవాలని చెప్పినందుకు వారిని దేశద్రోహులుగా పాకిస్తాన్ చైనా ఏజెంట్లుగా బిజెపి ఆర్ఎస్ఎస్ సోషల్ మీడియా యూనివర్సిటీతో ట్రోలింగ్ జరిపించిన నరేంద్ర మోడీ, ఇండియా పాకిస్తాన్ యుద్ధాన్ని అమెరికా అధ్యక్షుడు ఆపుతున్నట్లుగా ప్రకటించడం దానికి మోడీ మోనంగా ఉండడం దేశ ద్రోహానికి నిదర్శనం కాదా అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, జిల్లా నాయకులు మామిడాల సోమయ్య, ఆర్. సీత, కల్లెపు అడివయ్య, పద్మ సుదర్శన్, గడ్డం నాగరాజు, చిర బోయిన రాజయ్య, సాదుల శ్రీకాంత్, బర్మ బాబు, మారుజోడు సిద్దేశ్వర్, మామిడాల బాల మల్లేష్, ఇక్కిరి శ్రీనివాస్, సమర సింహారెడ్డి, పద్మ శశిరేఖ, మాలోత్ సుగుణ, తమ్మడి మాధవి, సుంకే సుగుణ, దార సుగుణ, చిర బోయిన భద్రమ్మ, చిర బోయిన లక్షి ్మ, బోయిన లక్షి ్మ, గడ్డం ధనూజ, ఎర్ర మైసమ్మ, గడం లక్షి ్మ, గడ్డం పద్మ, కొమ్మిడి లత, మాలోత్ మోతీలాల్, గడ్డం మంకయ్య, తమ్మడి రమేష్, ఎర్ర మల్లేష్, ఉచ్చంతల మల్లేష్, శికిలం కుమార స్వామి, షికిలం వెంకటేష్, బాలరాజు, ఎం. మధు, ఎం. బానుచందర్, ఎం. మహేష్, ఊరడి రామ చంద్రు, ఎస్. కె. లతీఫ్, చెక్క వెంకటేష్, ఎం. ఏ. ఎగ్ బాల్, దూపటి వెంకటేష్, గొట్టిపాముల శ్రీనివాస్ రాజు, వడ్డేమాన్ బాలరాజు, దార యాదగిరి, దార భాస్కర్, కుర్రి మార్కండేయ, కొమ్మిడి గోపాల్ రెడ్డి, కల్లెపు చంద్రయ్య, కల్లెపు నిశాంత్, కల్లెపు నరసింహులు, సిద్ధంకి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### ఘనం గా తిరంగా యాత్ర...

**.ఆలేరు మే 25 ప్రభాతవార్త**




ఆలేరు పట్టణం లో ఆపరేషన్ సిందూర్ దిగ్విజయ యాత్ర ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్రమం కు బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, బీజేపీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్, రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ యాత్ర వివేకానంద విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు యాత్ర చేపట్టారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నీవాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాలు చేత పట్టి , దేశభక్తి నినాదాలు చేస్తూ, భారత సైనికులకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, బండి రాజుల శంకర్, పట్టణ అధ్యక్షులు నంద గంగేష్, మండల అధ్యక్షులు కుమారస్వామి, పులిపలుపుల మహేష్, వడ్డెమన్ నరేందర్, తునికి దశరథ, ఐడియా శ్రీనివాస్, బందెల సుభాష్, కళ్లెం రాజు, కంతుల శంకర్, సంపత్, కళ్లెం రాజు, వెంకటేష్, కమిటీకారి కృష్ణ, బైరి మహేందర్, బ్రహ్మ చారీ, వస్పరి సాగర్, తదితరులు పాల్గొన్నారు.

### మొక్కల పెంపకం, సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలి



**చండూరు రూరల్, 24మే, ప్రభాతవార్త:**

గ్రామపంచాయతీలవారిగా మెక్కలు నాటి, వాటిని సంరక్షించాలని ఎంపిడివో బండారు యాదగిరి అన్నారు. శనివారం చండూరు ఎంపిడివో కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులకు, ఉపాదిహామీ సిబ్బందికి శనివారం ఎంపిడివో బండారు యాదగిరి అధ్యక్షతన నర్సరీల నిర్వహణ, వనమహోత్సవానికి సంబందించి గ్రామపంచాయతీలవారికి టార్గెట్లు నిర్వహించారు. గ్రామపంచాయతీలవారిగా మొక్కలు నాటడం, నాటిన మొక్కలకు నీరు అందిండం వాటికి అనువైన ప్రణాళికలను రూపొందించాలని, అలాగే పని ప్రదేశాలను ముందుగానే గుర్తించి కార్యక్రమాన్ని విజయవంతం చేసేదిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధిహామీ పనుల అనుసంధానంతో నర్సరీ నిర్వహించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని, మొక్కల పెంపకం, సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా మానవహారం



**నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 25**

వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో పట్టణానికి చెందిన ముస్లింలు మానవహారము ఏర్పాటు చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఇందులో ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొని తమ యొక్క నిరసనను తెలిపారు.

### బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రభాత వార్త నకిరేకల్ మే 25**

నకిరేకల్ మండలం తన సోంత గ్రామం మంగళపల్లికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన కందికంటి శ్రీనివాస్ ఇటివలే ఆకాల మరణం చెందగ, కుటుంబ సభ్యులను ఓదార్చి, తక్షణ ఖర్చుల నిమిత్తంపది వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి, కుటుంబానికి అండగ వుంటానని భరోసానిచ్చిన బిజిఆర్ ఫౌండేషన్ బాచుపల్లి గంగాధర్ రావు ఈకార్యక్రమంలోపాస్ డైరెక్టర్ గొడ్డేటి సైదులు యాదవ్ ,మాజీ ఉప్పసర్పంచ్ చింతల శ్రీనివాస్ యాదవ్, మాజీ వార్డ్ సభ్యులు పెరుమల్ల నాగయ్య రాష్ట్ర నాయకులు నకిరేకంటి అంజయ్య ,పెద్దమేతరి కందికంటి వెంకన్న ,గ్రామ పెద్దలు కందికంటి వెంకన్న, గాదరి రాఘవులు కందికంటి లింగయ్య , నర్సింహ ,బోలెద్దూ వెంకన్న, కందికంటి శ్రీనివాస్ , మంద సైదులు , మంద దేవయ్య, కందికంటి రవి, కందికంటి అంజయ్య, కుర్ర రాము, కందికంటి శ్రీనివాస్, కుర్ర రాము కందికంటి మహేష్ పాల్గొన్నారు.

### శ్రీసూర్యదేవునికి ఘనంగా సహస్రనామ అర్చనలు

**మేళ్లచెరువు మే 25 ప్రభాతవార్త**



శ్రీగోదా భూనీళ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం లో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం లో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో ఆదివారం సందర్భంగా సూర్యదేవునికి సహస్రనామ అర్చనలు, సూర్యనమస్కారములు, పారాయణ ములు, దైవ నామస్మరణ భజనలు, కీర్తనలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృ ష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజివెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్‌కుమారాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### దివ్య సుదర్శన హోమం

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 25**

ఈ నెల 27 న రోహిణి నక్షత్రంను పురస్కరించుకొని ఉదయం 10.30 ని.లకు శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి ఆలయం గోపలాయిపల్లిలో శ్రీ సుదర్శన హోమము నిర్వహించబడునని ఆలయ అనువంశిక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి దంపతులు తెలిపారు. అనంతరం సింగం గిరిధర్ ధర్మపత్ని రాజేశ్వరి దంపతుల సహకారంతో అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృప కు పాత్రులు కావాలని కోరారు. ప్రతి నెల రోహిణి నక్షత్రము రోజున సుదర్శన హోమము, పౌర్ణమి రోజున మాస కళ్యాణ కార్యక్రమాలు జరుపబడుతాయని, హోమము, కళ్యాణంలో లో పాల్గొనే భక్తులు సంప్రదాయ దుస్తువులు మాత్రమే ధరించవలెనని తెలిపారు. జూన్ 11 పౌర్ణమి తిధిని పురస్కరించుకొని మాసకళ్యానం జరుపబడునని వారు తెలిపారు.

### శేఖర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే వీరేశం

**కట్టంగూర్, మే 25, ప్రభాతవార్త**

కట్టంగూరు మండల కేంద్రానికి చెందిన జిల్లా యువజన కాంగ్రెస్



నాయకులు ముక్కాముల శేఖర్ యాదవ్ మాతృమూర్తి ముక్కామల గంగమ్మ ఇటీవల మృతి చెందడంతో ఆమె కుటుంబాన్ని ఆదివారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మధ్య జడ్పిటిసిలు మాద యాదగిరి, సుంకరబోయిన నరసింహ, మాజీ ఎంపీపీ రెడ్డి పల్లి వెంకటమ్మ సాగర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దోరేపల్లి పద్మ, అయితగోని సైదులు, ముత్యాల లింగయ్య, చెరుకు సైదులు, చెరుకు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ మార్కెట్ సర్వతోముఖ అభివృద్ధికి కృషి

**-పశువుల సంతకు ప్రత్యేక స్థలం కేటాయిస్తాం..**

**-మంత్రులు తుమ్మల,ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి...**

*కోదాడ,మే 25, ప్రభాతవార్త :*

రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా అన్ని హంగులు, కొత్త టెక్నాలజీ తో కోదాడ వ్యవసాయ మార్కెట్ ను అభివృద్ధి చేస్తామని భారీ నీటిపారుల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,కోదాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి లు అన్నారు.ఆదివారం కోదాడ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధిపై కోదాడ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్,పాలకవర్గ సభ్యులతో హైదరాబాదులో భారీ నీటిపారుదల శాఖ మంత్రి నివాసంలో



మంత్రి ఉత్తమ్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ల సమక్షంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.కోదాడ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం ఎన్ని నిధులైన మంజూరు చేస్తానని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. ప్రత్యేకంగా పశువుల సంత ఏర్పాటుకు అనువైన స్థలం కేటాయిస్తామని మంత్రులు తెలిపారు.మార్కెట్ అభివృద్ధి తో పాటు రైతులకు పొలాలకు వెళ్లే దారులుకు మట్టి రోడ్లు మంజూరు చేయాలని ,పొలాలకు రైతులు వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారనీ,మండలానికి ఒక గోదమ్ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని మంత్రులను ఎమ్మెల్యేను చైర్ పర్సన్ పాలకవర్గ సభ్యులు కోరారు.రైతుల సమస్యల పరిష్కారానికి మంత్రులు, ఎమ్మెల్యే కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, వైస్ చైర్మన్ బషీర్,జిల్లా మార్కెటింగ్ అధికారి శర్మ,సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ రాహుల్,సభ్యులు సిహెచ్ సూర్యం,వెంకట్ రెడ్డి,వీరబాబు,మణెమ్మ,వెంకటేశ్వర్లు,శ్రీను,వేణు,శ్రీనువాసు తదితరులు పాల్గొన్నారు.

## రసాయన ఎరువులు వాడొద్దు



*నడిగూడెం, మే 25, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని బృందావన పురం, వేణుగోపాలరం, కేశ్వాపురం, కరివిరాల, కాగితారామచంద్రపురం గ్రామాలలో ఆదివారం నడిగూడెం కు చెందిన వ్యవసాయ సామజిక కార్యకర్త డాక్టర్ మొలుగూరి గోపయ్య (గోపి ) స్వచ్ఛందంగా ప్రకృతి వ్యవసాయం పై ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వచ్చే వానాకాలం నుండి ప్రతి రైతు ఒక అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం చేపట్టాలన్నారు. కాలానుగుణంగా వ్యవసాయం లో అనేక మార్పులు వచ్చాయని, రాసాయనాల వినియోగం పెరిగిందని దీంతో రోగాల పాలవుతున్నామన్నారు. కాబట్టి ప్రతి రైతు ఎలాంటి రసాయన ఎరువులు వాడకుండా మనకు అందుబాటులో ఉన్న సహజ వనరులు ఉపయెగించుకోవాలన్నారు. నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యం అని పంట ఆరోగ్యమే మన ఆరోగ్యమని రైతులకు వివరించారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



*నడిగూడెం, మే 25, ప్రభాతవార్త:*

స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 200607 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. చదువుకున్న రోజుల్లో జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చదువు చెప్పిన గురువులు చింతలపాటి వాణి, రమణమ్మ, అనురాధ, చాంప్లా, నెహ్రు, రాంబాబు, మూర్తి, కోటయ్యలను ఘనంగా సన్మానించారు. మంచిగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకున్నందుకు ఆనందంగా ఉందని వారన్నారు. ఉపాధ్యాయుల సహకారంతో విద్యాబోధనతో జీవితంలో రాణించామని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. తమ పిల్లలను మంచిగా చదివించి ఉన్నతులుగా తీర్చిదిద్దాలని గురువులు అన్నారు. ఈ సందర్భంగా గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శైలజ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి

*ముసగాల మే 25 ప్రభాతవార్త*



రాజకీయాలకు అతీతంగా నిజమైన రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులను పారదర్శకంగా నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి రుణాలు, యూనిట్లు మంజూరు చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం స్థానిక మండల కేంద్రంలో కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకంలో సిబిల్ స్కోర్ ఆధారంగా యూనిట్లు మంజూరు చేయాలనే నిబంధనలు ఇతర మార్గదర్శకాలను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి. గత పదిహేనులుగా తెలంగాణ రాష్ట్రంలో 30 లక్షల మందికి పైగా నిరుద్యోగ యువత విద్యా ఉపాధి అవకాశాలు లేక తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఏడాదికి రెండు లక్షలు ఉద్యోగాలు చొప్పున భర్తీ చేస్తామని హామీ ఇచ్చింది అది అమలు చేస్తూనే గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకుల కోసం స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేసి నిరుద్యోగ యువతను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి. రాజీవ్ యువ వికాసం పథకం ఎంపికలో ఎలాంటి కొర్రీలులేకుండా నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలి. ఈ సమావేశంలో సతీష్, సైదులు, వినోద్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు

## ఆలయంలో ప్రత్యేక పూజలు



*నడిగూడెం, మే 25, ప్రభాతవార్త:*

మండల కేంద్రమైన నడిగూడెం లో గట్టు మైసమ్మ దేవాలయం వద్ద ఆదివారం బిజెపి నాయకులు ప్రత్యేక పూజలు చేపట్టారు. బిజెపి రాష్ట్ర నాయకురాలు బండారు కవితా రెడ్డి ఆలయాన్ని సందర్శించి పూజల్లో పాల్గొన్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని గట్టు మైసమ్మను ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు బండారు వీరబాబు యాదవ్, ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులన్నీ విడుదల చేయాలి

*నడిగూడెం, మే 25, ప్రభాతవార్త:*

గ్రామపంచాయతీలలో పనులు చేపట్టి పూర్తిచేసిన వాటన్నింటికీ పూర్తిస్థాయి బిల్లులు చెల్లించాలని పలువురు తాజా మాజీ సర్పంచు లు కోరుతున్నారు. లక్షల రూపాయల్లో బిల్లులు రావాల్సి ఉందని అంటున్నారు. ప్రస్తుతము కేవలం 10 లక్షల లోపు బిల్లులు మాత్రమే చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించడం సరైంది కాదన్నారు. ఏ గ్రామంలో ఎన్ని లక్షల పెండింగ్ బిల్లులు రావాలో చూసి పూర్తిస్థాయి బిల్లులు విడుదల చేయాలని కోరుతున్నారు. ఇప్పటికే అప్పులు తెచ్చి వడ్డీలు చెల్లిస్తున్నందున బిల్లులు మరింత పెండింగ్ పెడితే వడ్డీలు చెల్లించలేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఇప్పటికే నెలవారీగా తెచ్చినప్పులకు వడ్డీలు చెల్లిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో ఈలోపే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరుతున్నారు.




## తెలంగాణ ఉద్యమంలో టీజేఎఫ్ కీలక పాత్ర



*కోదాడ, మే 25, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉద్యమంలో తెలంగాణ జర్నలిస్టుల ఫోరం కీలక పాత్ర పోషించిందని టి యు డబ్ల్యూ జె 143 జిల్లా ప్రధాన కార్యదర్శి నారపరాజు హరికిషన్ రావు నియోజకవర్గ అధ్యక్షుడు వంగవీటి శ్రీనివాసరావులు పేర్కొన్నారు. ఆదివారం కోదాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ నెల 31న హైదరాబాదులో నిర్వహించనున్న టీజేఎఫ్ రజితోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఆకాంక్షి స్తూ పోస్టర్ విడుదల చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. టీజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం నారాయణ నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు రాష్ట్ర సాధన కోసం ఉద్యమించారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం బలహీనమైన ప్రతి సందర్భంలోనూ టీజేఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను సజీవంగా ఉంచేందుకు సముచిత పాత్ర పోషించిందన్నారు.. రాష్ట్ర ఆవిర్భావం కోసం అన్ని పార్టీలను ఏకతాటిపైకి తెచ్చి న ఘనత టీజేఎఫ్ కు దక్కుతుందన్నారు. రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని వారు జర్నలిస్టులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో... టీయూడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంక వెంకటరత్నం, యూనియన్ నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొలిచలం నరేష్, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలపాటి సురేష్ ,రూరల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జూలూరి వీరభద్రం ,అనంతగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిమెట్ల రామకృష్ణ, శివదాసు శ్రీహరి, నాయిని మల్లయ్య, ఆలూరి చరణ్ ,వేజెండ్ల శివనాగు, తునిగర్ సైదులు, నేలమరి శ్రీకాంత్, చలిగంటి రంగా, శ్రీరామ్ రవికుమార్ ,గంగిరెడ్డి అశోక్ రెడ్డి, గడ్డం అంజి ,అమరబోయిన వీరబాబు ఉన్నారు.



## కుమారి మృతికి సంతాపం

*మునగాల మే 25 ప్రభాతవార్త*

మండల పరిధిలోని కొక్కిరేణి చెందిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మునగాల మాజీ ఎంపీపీ ములకలపల్లి రాములు భార్య ములకలపల్లి కుమారి మృతికి సంతాపాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జయపాల్ రెడ్డి తెలిపారు.ఇటీవల మృతి చెందిన ములకలపల్లి .కుమారి కుటుంబ సభ్యులకు సంతాపం సానుభూతి వ్యక్తం చేసి ఆమె చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో ములకలపల్లి .కుమారి మృతి చెందటం వారి కుటుంబానికి తీరనిలోటని వారన్నారు.రాజకీయాల్లో భర్తకు చేదోడు వాదోడుగా ఉంటూ చేదోడు వాదోడుగా ఉంటూ సిపిఎం పార్టీ అభివృద్ధికి మంచి కృషి చేశారని కొనియాడారు ఈ కార్యక్రమం లో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు కొక్కిరేణి కాంగ్రెస్ పార్టీ నాయకులు పొటు అశోక్ కుమార్ మునగాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదారావు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఓరుగంటి రవి

## ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో మే 27 నుండి చివరి విడత ఉపాధ్యాయ శిక్షణలు

*ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ మే 25 :*

స్థానిక ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పెద్ద పెండ్యాల , ధర్మసాగర్ లో తెలుగు, హిందీ, భౌతిక జీవశాస్త్రల 6 నుండి 10వ తరగతికి బోధించే ప్రభుత్వ, స్థానిక సంస్థల, కేజీబీవీల, తెలంగాణ మోడల్ పాఠశాలల, తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాలలకు చెందిన నిర్దేశించిన ఉపాధ్యాయులు ఈనెల 27వ తేదీ నుండి 31 వరకు తుది విడత శిక్షణకు హాజరుకావాలని జిల్లా విద్యాశాఖ అధికారిణి శ్రీమతి డి. వాసంతి ఒ ప్రకటనలో తెలిపారు. రెండవ విడతలో హాజరు కాని తెలుగు, హిందీ, భౌతిక, జీవశాస్త్రాలకు చెందిన ఉపాధ్యాయులు కూడా ఈ మూడవ విడత శిక్షణలో హాజరు కావచ్చని ఆమె తెలిపారు. ఉపాధ్యాయు లందరూ కూడా ఉదయం 9:00 నుండి సాయంత్రం 5 గంటలవరకు జరుగు శిక్షణలో మొబైల్ ఫోను, సంబంధిత విషయాల వారి పాఠ్య పుస్తకాలను తీసుకొని రావాలని కోరారు. ఉర్దూ మీడియానికి చెందిన భౌతిక మరియు జీవశాస్త్రాలకు చెందిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యాయులు కూడా ఈ వేదికలోనే శిక్షణకు హాజరుకావాలని హనుమకొండ డి ఈ ఓ తెలిపారు.

## బెస్ట్ ప్రాక్టీసెస్ కు అప్లై చేసుకున్న ఉపాధ్యాయులు స్క్రూటినీకి హాజరు కావాలి డి. ఈ ఓ.వాసంతి

*ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ మే 25 :*

హనుమకొండ జిల్లా నుండి బెస్ట్ ప్రాక్టీసెస్ కు అప్లై చేసుకున్న ఉపాధ్యాయులు అందరూ ఈనెల 26వ తేదీన (సోమవారము రోజు) మధ్యాహ్నము రెండు గంటలకు స్థానిక ఢిల్లీ పబ్లిక్ స్కూల్, పెద్ద పెండ్యాల నందు స్క్రూటినీకి హాజరు కావాలని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి డి. వాసంతి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎస్సీ ఆర్టీ వెబ్సైట్ ద్వారా ఎస్సి ఆర్టి ప్రకటన ప్రకారం హనుమకొండ జిల్లాకు చెందిన 39 మంది ఉపాధ్యాయులు తమ తమ పాఠశాలలో బెస్ట్ ప్రాక్టీసెస్ అమలు చేస్తున్నట్లు అప్లై చేసుకున్నారని, ఇలా అప్లై చేసుకున్న ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయుల నుండి మూడు ఉత్తమ ప్రాక్టీసులను ఎంపిక చేసి రాష్ట్రస్థాయికి పంపడం జరుగుతుందని, దాని కోసము అప్లై చేసుకున్న ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయులు మధ్యాహ్నము రెండు గంటలకు తమ యొక్క పిపిటి, ఆడియో విజువల్ డెవలప్మెంట్ ఇన్ఫర్మేషన్ తో మరియు ఇతర మెటీరియల్ తో హాజరుకావాలని జిల్లా విద్యాశాఖ అధికారి కోరారు.

## బలగం ఫేమ్ అంజన్న (జీవి బాబు) కన్నుమూత

### అనారోగ్యంతో వరంగల్లో మృతి చెందిన జీవీ బాబు

*మే 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

బలగం సినిమా నటుడు అంజన్న (జీవి బాబు) అనారోగ్యంతో ఆదివారం వరంగల్లోని ఒక హాస్పిటల్ లో మృతి చెందాడు. కమెడియన్ వేణు యెల్దండి



దర్శకత్వం, దిల్ రాజు ప్రొడక్షన్ లో వచ్చిన సినిమాలో బాబు హీరో ప్రియదర్శి తాతగా నటించి ఆకట్టుకున్నారు. గత కొన్ని రోజులుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో డయాలసిస్ పొందుతున్నారు. ఈ మధ్యే బలగం డైరెక్టర్ వేణు యెల్దండి, హీరో ప్రియదర్శి గారు జీవి బాబు వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందించారు. బలగం చిత్ర బృందంలోని సభ్యులు బాలు కాయితి, ఆకునూరి దేవయ్య, బలగం కొమురమ్మ లు ఆస్పత్రికి వెళ్లి పరామర్శించి వారికి ధైర్యం చెప్పి వచ్చారు. డైరెక్టర్ వేణు యెల్దండి జీవి బాబు సతీమణితో ఫోన్లో మాట్లాడి ఓదార్చారు. జీవి బాబుకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఇంతలోనే జీవి బాబు మరణించడం బాధాకరమని, ఆయన ఆత్మకు శాంతి కలగాలని డైరెక్టర్ వేణు యెల్దండి పేర్కొన్నారు. హీరో ప్రియదర్శి జీవి బాబు మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. జీవి బాబు రంగస్థల నటుడు.. బలగం సినిమా తర్వాత రజకార్ సినిమాలో కూడా నటించారు. మొత్తం ఇప్పటికి జీవి బాబు 20 సినిమాలకు పైగా నటించిన.. బలగం సినిమాతో గుర్తింపు వచ్చింది.

# తెలంగాణ ఉద్యమంలో టీజేఎఫ్ పాత్ర అద్వితీయం

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ....

*మే 25, ప్రభాతవార్త. హన్మకొండ టౌన్ :*

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం లో జర్నలిస్టుల పాత్ర అద్వితీయం అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం ఆవిర్భవించి 25 ఏళ్ళు పూర్తి చేసుకున్న



సందర్భంగా ఈనెల హైదరాబాద్ జలవిహార్ లో టీజేఎఫ్ రజతోత్సవ సంబురాల గోడ పత్రిక ను శనివారం ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి హనుమకొండ బాలసముద్రం లోని ప్రజాభవన్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు నినాదం తో టీజేఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర సాధనకోసం జర్నలిస్టులు అలుపెరగని పోరాటం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్( హెచ్ 43) హనుమకొండ జిల్లా కమిటీ అధ్యక్షులు మస్కపురి సుధాకర్, ప్రధాన కార్యదర్శి అర్జం. రాజ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీఆర్ లెనిన్, రాష్ట్ర నాయకులు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, కక్కెర్ల అనిల్ కుమార్, పోగాకుల అశోక్, గోకారపు శ్యాం, వేణు గోపాల్, శ్రీకాంత్ పాల్గొన్నారు

# టీ జి ఎస్ ఆర్ టి సి వెల్ఫేర్ బోర్డు కమిటీల సమావేశం రద్దు చేయాలి

### ప్రవేటు ఏజెన్సీల ద్వారా ఔట్ సోర్సింగ్ పద్ధతిలో కండక్టర్, డ్రైవర్లను నియమించే విధానం మానుకోవాలి

### టీ జి ఎస్ ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్

*మే 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్:*

06.05.2025 రోజున సచివాలయంలో రితిది నాయకులతో జరిగిన చర్చల సందర్భంగా గౌరవ రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ గారు సమస్యల పరిష్కారానికి ఇచ్చిన హామీలలో యూనియన్ల పునరుద్ధరణ కూడా ఉంది. అయినా కూడా ఆర్టీసీ యాజమాన్యం వెల్ఫేర్ బోర్డ్ మీటింగ్ గురించి సర్క్యులర్ జారీచేయడం పుండు మీద కారం చల్లి నట్లుగా ఉందని, అలాగే ఈ సర్క్యులర్ వలన ప్రభుత్వం ఇచ్చిన హామీలకు అడ్డు పడే విధంగా ఉందని జాక్ భావిస్తుంది. అలాగే విద్యుత్ బస్సులను కేంద్ర ప్రభుత్వంతో నేరుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పంద చేసుకుంటున్నదని,ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలతో ఈ బస్సులు తీసుకోస్తే సహించమని ఈ చర్యల వలన ప్రభుత్వం మీద కార్మికులకు నమ్మకం కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం మీద నమ్మకంత జాక్ సమ్మె వాయిద వేసుకుని వారు ఇచ్చిన హామీలు కొన్ని పరిష్కారం అవుతాయని వేయి కళ్ళతో కార్మిక వర్గం ఎదురు చూస్తున్న సమయం లో ఎండి ఇటువంటి సర్క్యులర్ ద్వారా రెచ్చగొట్టే చర్యలకు పాల్పడడం సమంజసం కాదని జాక్ నాయకులు అన్నారు ఆర్టీసీలో ఎన్నడూ లేని విధంగా ప్రవేటు ఏజెన్సీల ద్వారా ఔట్ సోర్సింగ్ పద్ధతిలో కండక్టర్, డ్రైవర్లను నియమించడం, ప్రవేట్ బస్సులను తేవడం, గ్యారేజ్ లు మొత్తం ప్రవేటు చేయడం, రిటైర్డ్ అయినా అధికారులను ఖాళీలల్లో నింపడం వంటివి ఈ ఆర్టీసీని ప్రవేటు పరం చేయడానికేనని వెంటనే ఔట్ సోర్సింగ్ నియమాకాలు ఆపాలని లేని యెడల మళ్ళీ సమ్మె బాట పడుతామని హెచ్చరిన్చారు ..ఆర్టీసీ యాజమాన్యం కవ్వింపు చర్యలు విడనాడాలని,మొన్నటి సమ్మె కేవలం వాయిద మాత్రమేనని విరమణ కాదని గుర్తు చేస్తున్నా, జూన్ 2 తేదీ వరకు ప్రభుత్వం రితిది కి ఇచ్చిన హామీలు అమలు చేయని పక్షంలో మళ్ళీ సమ్మె వైపు వెళ్తామని, దీనికి పూర్తి బాధ్యత ఆర్టీసీ యాజమాన్యం వహించాల్సి వొస్తుందని తెలియజేస్తున్నాము అని జాక్ చైర్మన్ ఈదురు వెంకన్న ఒక ప్రకటన తెలియజేశారు.

## రోడ్లపై పేరుకుపోయిన చెత్తను తొలగించాలి!!

### పారిశుధ్యం లోపించకుండా చర్యలు చేపట్టాలి!!

### వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా చూడండి !!

### సంబంధిత పారిశుధ్య అధికారులకు ప్రజల విన్నపం

*(పరకాల ప్రభాత వార్త)*



పరకాల పురపాలక సంఘం పరిధిలో చెత్త కుప్పలుగా పేరుకుపోయి ఉన్నాయి. గత కొద్ది రోజులుగా ఈ చెత్తను తొలగించకపోవడంతో స్థానికంగా దుర్గంధపూరిత వాసనలు వెదజల్లుతున్నాయి. అంతేగాక ఈ చెత్త మూలంగా ఈగలు, దోమలు వృద్ధి చెంది స్థానికులు పలు రోగాల బారినపడే అవకాశం కూడా ఉంది. ఇదే తరహాలో అనేక ప్రాంతాల్లో పారిశుధ్యం లోపించడం మూలంగా స్థానిక ప్రజలు చాలా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చెత్తను తరలించడంలో జాప్యం మూలంగా ప్రజలు పలు అంటు రోగాల బారిన పడే అవకాశం ఉంది. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డు ల్లో రోడ్లపక్కనే చెత్త కుప్పలు కుప్పలుగా పేరుకుపోయినప్పటికీ చెత్తనుతొలగించడంలో సంబంధిత అధికారులు మాత్రం నిరక్ష్యం వహిస్తున్నారు. అసలే వర్షాకాలంలో వర్షాల మూలంగా పరిసర ప్రాంతాలన్నీ అపరిశుభ్రంగా తయారవడంతో పాటు స్థానికంగా ఉండే గుంతల్లో నిలిచి ఉన్న వర్షపు నీటి వల్ల ఈగలు,దోమలు వృద్దిచెందుతాయి. దీనికితోడు చెత్తను సకాలంలో తొలగించకపోవడంతో తీవ్రమైన దుర్వాసనలు వెదజల్లడంతో పాటు, వర్షాకాలంలో ప్రజలకు సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదముంది. అందుకు ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా ఎక్కడకూడా చెత్త పేరుకుపోకుండా ఏరోజు కారోజు చెత్తను తొలగించి, ప్రజలకు అంటు రోగాలు ప్రబలకుండా సంబంధిత అధికారులు తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని పలువురు స్థానికులు కోరారు. ముఖ్యంగా ప్రజలు కూడా పరిసరాల పరిశుభ్రత పాటించాలి, పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తుంచుకోవాలి. ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకుని ఈ విషయంపై ఉన్నతాధికారులు కూడా స్పందించి తగు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైన ఉంది

## శ్రీ యోగానంద స్వామి ని దర్శంచుకున్న మాజీ ఎమ్మెల్యే దాసరి

*జూలపల్లి ప్రభాతవార్త*

:జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో ఆదివారం రోజున శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారిని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ స్వామి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలందరూ పాడిపంటలతో,ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు.తదనంతరం స్థానిక నాయకులు వారిని మర్యాద పూర్వకంగా శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తొగరు శ్రీనివాస్,పూరెల్ల గంగయ్య గౌడ్,కొండపల్లి కృష్ణమూర్తి,బుర్ర మహేశ్ గౌడ్,బొజ్జ మల్లయ్య,తోట వెంకయ్య,నర్సింహ చారి,నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ మర్రిగూడ మండల మహాసభను జయప్రదం చేయండి



**మర్రిగూడ,25మే,ప్రభాతవార్త:** మర్రిగూడ మండల కేంద్రంలో జూన్ 6న జరుగనున్న భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) మండల 15వ మహాసభను జయప్రదం చేయాలని పార్టీ మండల కార్యదర్శి ఈదుల భిక్షం రెడ్డి విజ్ఞప్తి చేశారు.ఆదివారం సిపిఐ కార్యాలయంలో మహాసభకు సంబందించిన కరపత్రాన్ని ఆవిష్కరిస్తూ పేద మద్యతరగతి,బడుగు,బలహీన వర్గాల ప్రజలకోసం నిరంతరం పార్టీ పాటుపడుతుందని అన్నారు.ఈ మహాసభను సిపిఐ జాతీయ సమితి సభ్యులు,మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి ప్రారంభిస్తారని,ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పాల్గొంటారని ఆయన అన్నారు.మండలంలోని వివిద గ్రామాలనుంచి పార్టీ ప్రతినిధులు పాల్గొంటారని,ఈ మహాసభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి బూడిద సురేష్,కార్యవర్గ సభ్యులు బుర్ర శేఖర్,ఎరకల నిరంజన్‌గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రసన్న రాజ్ పరామర్శ

**కట్టంగూర్, మే 25, ప్రభాతవార్త**



క్తట్టంగూరు మండల కేంద్రంలో ఇటీవల క్యాన్సర్ తో బాధపడుతూ ఇంటి దగ్గరనే ఈరోజు తుది శ్వాస విడిచిన దొరేపల్లి రాములమ్మ పార్థివ దేహానికి టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగడ్డ ప్రసన్న రాజ్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిఎసిఎస్ మాజీ చైర్మన్ నూక సైదులు యాదవ్, . బిఆర్ఎస్ జిల్లా నాయకులు మేకల రమేష్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండాల మల్లేష్ గౌడ్, తండు సోములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శేఖర్ కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ ప్రసన్న రాజ్

**కట్టంగూర్, మే 25 ప్రభాతవార్త**



కట్టంగూరు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ యూత్ లీడర్ ముక్కముల శేఖర్ మాతృమూర్తి దశ దినకర్మలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగడ్డ ప్రసన్నరాజు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గంగమ్మ చిత్రపటంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. డాక్టర్ ప్రసన్న రాజ్ వెంట బి.ఆర్.యస్ పార్టీ నాయకులు మేకల రమేష్, గుండాల మల్లేష్ గౌడ్, తండు సోములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దైద రవీందర్ ఘన నివాళులు

**కట్టంగూర్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**



మండల ఇందిరానికి చెందిన ~ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ముక్కాముల శేఖర్ యాదవ్ మాతృమూర్తి ముక్కమల గంగమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి టిపిసిసి రాష్ట్ర నాయకులు డాక్టర్ దైద రవీందర్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సుంకరబోయిన నరసింహయాదవ్, చెరుకు యాదగిరి, గద్దపాటి రాములు, శంకర్, గోపి,సురేష్, జావీద్, అర్జున్, విజయ్, గిరి, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కుమారుడు,కూతురుని కోల్పోయి అనాథలైన తల్లి దండ్రులు



**గట్టుప్పల్,25మే,ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లా గట్టుప్పల్ మండలం తెరెట్‌పల్లి గ్రామానికి చెందిన అక్కేనపలిల్లి వంశి మృతిచెందిన సంఘటన అందరినీ విషాధంలో ముంచింది.వంశి వృత్తిపరంగా లారీ డ్రైవర్‌గా పని చేస్తూ జీవనం వెళ్లదీస్తుండగా,విధి వక్రించడంతో వరంగల్ జిల్లా కర్ణపురం గ్రామం వద్ద జరిగిన దుర్ఘటనలో మృతి చెందారు.ఇప్పటికే ఒక కుమార్తె అనారోగ్యంతో చనిపోవడం, ఇప్పుడు కుమారుడిని కోల్పోయి ఆ కుటుంబం తీవ్ర విషాధంతో మునిగిపోయింది.కుటుంబ సభ్యులు ఇప్పుడు ఆర్థికంగా,మానసికంగా ఎంతో కష్టంలో ఉన్నారు.గ్రామస్తులు,మంచి మనసున్నవారు ముందుకువచ్చి వీరికి ఆర్థిక సహకారం అందించడంతోపాటు మనోధైర్యం కల్పించాలన్నది వాస్తవం.ఈ సందర్భంలో ప్రభుత్వంకూడా స్పందించి బాధిత కుటుంబానికి తగిన మద్దతు ఇవ్వాలని ఆశిద్దాం.అక్కెనపల్లి వీరయ్య,ఫోన్‌పే నెం.9573894348.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**గట్టుప్పల్,25మే,ప్రభాతవార్త:** గట్టుప్పల్ మండలంలో ఉన్న తెరెటుపల్లి గ్రామంలో ఉన్న యుపిఎస్ పాఠశాలలో 1997-98 సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు 27సంవత్సరాల తరువాత మళ్లీ ఒక్కచోట చేరి ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పరస్పరం పలకరించుకుంటూ తమ జీవిత ప్రయాణాలను పంచుకున్నారు. స్కూల్ అభివృద్ధిలో భాగంగా వారు పాఠశాలకు బీరువాను అందజేసి తమ సమాజ సేవాభావాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా వారు ఉపాధ్యాయులను స్మరించుకుంటూ,తమ విద్యాదాతలపట్ల కృతజ్ఞతలు తెలిపారు.ఈ సంఘటన పాఠశాల విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుంది.ఒకే పాఠశాలలో చదివిన స్నేహితులు దశాబ్దాల తరువాత మళ్లి కలుసుకుని పాఠశాల అభివృద్ధిలో భాగస్వాముడం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా మారింది.

# రైతు సంఘం మండల అధ్యక్ష,కార్యదర్శుల ఏకగ్రీవ ఎన్నిక

**గట్టుప్పల్,25మే,ప్రభాతవార్త:** రైతు సంఘం గట్టుప్పల మండల అధ్యక్ష,కార్యదర్శులుగా ముసుకు బుచ్చిరెడ్డి,చాపల మారయ్యలను ఈ నెల 22న జరిగిన గట్టుప్పల మండల మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు





మాట్లాడుతూ గట్టుప్పల మండల వ్యాప్తంగా రైతు సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని పార్లమెంటులో చట్టం తేవాలని అన్నారు.నరేంద్రమోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు.కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను 4కోడ్‌లుగా చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు.మొడీ ప్రభుత్వం కార్మిక వర్గ హక్కులను కాలరాస్తుందని,వ్యవసాయ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టిందని విమర్శించారు. ధరలు,నిరుద్యోగం ఎన్నడూ లేనంతగా పెరిగాయని,ప్రజలు ఇబ్బందులు పడుతుంటే మోడీ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. రైతుల సమస్యలపై దశలవారిగా పరిష్కరించేంతవరకు పోరాటాలు కొనసాగిస్తామని వారు ఈ సందర్భంగా తెలియజేశారు.




# పందుల నరసింహ కుటుంబానికి ఆర్థిక సహాయం



**మునుగోడు మే 25 ప్రభాత వార్త** మ్నునుగోడులో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో పందుల గాలయ్య ధనమ్మ కుమారుడు పందుల నరసింహ(25) అస్మిక మరణం చెందారు. ఈ విషాద విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు నరసింహ కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.అలాగే బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాల్వాయి స్రవంతి రెడ్డి ఆదివారం నరసింహ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, అండగా ఉంటానని పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పాల్వాయి వెంకట్ రెడ్డి ద్వారా అందజేశారు.ఈ కార్యక్రమంలో మారగోని అంజయ్య గౌడ్ , మేకల శ్రీనివాస్ రెడ్డి , ఐతగోని విజయ గౌడ్, రాము సాదు,పందుల భిక్షం, పందుల సురేష్ , పందుల పాపయ్య , మార్త మోహన్ రెడ్డి , గజ్జల బాలరాజు గౌడ్, జిట్టగోని మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్సీడీపై జిలుగు విత్తనాలు

**మర్రిగూడ,25మే,ప్రభాతవార్త:** సబ్సిడీపై జిలుగు విత్తనాలు 10క్వింటాళ్లు ఎఫ్ఎస్‌సిఎస్ శివన్నగూడలో అందుబాటులో ఉన్నాయని,జిలుగు 30కెజిల బ్యాగు రూ.2137లకు ఇవ్వనున్నట్లు,కావల్సిన రైతులు పట్టా పాస్‌బుక్,ఆధార్‌కార్డు తీసుకుని రావాలని ఎవో సాహస్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆహా..ఏమీ రహదారులు...

**మర్రిగూడ,25మే,ప్రభాతవార్త:**



ఆహా..ఏమి రహదారులు...అని మైమరి పించేలా ప్రయాణికులు ముక్కున వేలేసు కుంటున్నారు. వర్షాకాలం ప్రారంభం కాకముందే చినుకు పడితే బహు చిత్తడి.నీరు నిల్వ గుంటలతో సతమత మవుతూ ఉన్న శివన్నగూడ మొదలుకొని అంతంపేట రోడ్లవెంట వెళ్లే వాహన చోదకులు,పాదచారుల ఇక్కట్లు వర్ణనాతీతంగా మారింది.అంతంపేటగుండా లచ్చమ్మగూడెం క్రాస్‌రోడ్డు వరకు ఇదేతంతుకావడంతో ప్రయాణికులు చీదరించుకుంటున్నారు. కనీసం మరమ్మత్తులు చేపట్టి ఆదుకోవాలంటూ ఆర్అండ్‌బి అధికారులను పలు గ్రామాల ప్రజలు ఉన్నతాధికారులను,ప్రజా ప్రతినిధులను కోరుకుంటున్నారు.గ్రామాలలో ఇటీవల వేసిన సిసిరోడ్డు కనీసం ఈ చిత్తడి నెలకొన్న రోడ్లవెంట వేయకుండా,గ్రామాలలో అధికారులు ఇష్టానుసారంగా అనువుగానిచోట వేసి ప్రభుత్వ నిధులను దుర్వినియోగపరిచారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.అధికారులు స్పందించి శివన్నగూడనుండి అంతంపేట క్రాస్‌రోడ్డు వరకు తగు మరమ్మత్తులు చేపట్టాలని పలు గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళణం

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 25*



2012-13కు చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నక్కలపల్లి పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించుకున్నారు.కార్యమంలో భాగంగా పూర్వ విద్యార్థులు తమ గురువులను సన్మానించి వారు చూపిన మార్గదర్శనం వల్లనే మంచి జవనం గడుపుతున్నామని అందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.దూర ప్రాంతాలలో ఉన్న తమ స్నేహితులను పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి పూర్వ సమన్వయం చేసి అందరూ కలుసుకుని తమ ఆపాత మధుర జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు.విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కుకుడాల గోవర్ధన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ నక్కలపల్లి హై స్కూల్లో చదివిన విద్యార్థుల్లో చాలామంది ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగాలు మరియు ఇతర ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగాలు పొంది గ్రామానికి మంచి పేరు తెచ్చి పెట్టారని ప్రతి కుటుంబంలో అందరూ అక్షరాసులైనప్పుడే ఆ కుటుంబం అభివృద్ధి చెందుతుందని పూర్వ విద్యార్థుల ఏ స్థాయిలో ఉన్నా స్వంత గ్రామాన్ని మర్చిపోకూడదని తనవంతుగా గ్రామాభివృద్ధిలో పాలుపంచుకోవాలని ప్రభుత్వ పాఠశాలలో ఎన్రోల్మెంట్ పెంపుదల కోసం కృషి చేయాలని, నార్కట్ పల్లి మండలంలో నక్కలపల్లి పాఠశాలలో మంచి ఫలితాలు సాధించబడ్డాయని మారుమూల గ్రామమైన నక్కలపల్లి మంచి అభివృద్ధిని సాధించిందని ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అప్పుడే పేద విద్యార్థులకు ఉచితమైన నాణ్యమైన విద్య లభిస్తుందని తద్వారా నైపుణ్యం గల విద్యార్థులు తయారై దేశాభివృద్ధికి తోడ్పడతారని అన్నారు.ఈ కార్యక్రమంలో నక్కలపల్లి హైస్కూల్లో గతంలో పనిచేసిన ఉపాధ్యాయులు విజయపాల్,పాండరీ,కృష్ణ ,అల్నీ,రమేష్ కుమార్ , ఆదినారాయణ,రామలింగయ్య ,జయారపు రమేష్, విద్యావాలంటీర్లు భాషపాక రవి,శ్రీపతి యాదయ్య, పూర్వ విద్యార్థులు కంచర్ల విజయకుమార్ రెడ్డి ,మైలవరం వసంత,ఈరటి విజయలక్ష్మి,గద్దపాటి తిరుమలేశ్,నవీన్, సాయికృష్ణ,సందీప్, శ్రీకాంత్, బాషపాక నవీన్, రేణుక,సౌందర్య,అన్నపూర్ణ మొదలగు వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు కంచర్ల విజయ కుమార్ రెడ్డి, వసంత, విజయ లక్ష్మి సమన్వయ కర్తలుగా వ్యవహరించారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉషయ్య



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 25*

మండలం లోని బెండలపహాడ్ గ్రామంలో నిర్వహించిన ముత్యాలమ్మ గుడి మరియు బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమం లో నార్కెట్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయన వెంటమాజీ పిఎసిఎస్ చైర్మన్ పైళ్ల మధుసూదన్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి ,చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ తొడుసు వీరయ్య,గ్రామశాఖ అధ్యక్షులు లోడంగి శ్రీనివాస్, కందాల వెంకట్ రెడ్డి, కందాల నర్సిరెడ్డి,పైళ్ల శశిధర్ రెడ్డి,సైదిరెడ్డి, ప్రతాప్ రెడ్డి, అంజిరెడ్డి,ప్రవీణ్ రెడ్డి, బిక్షం రెడ్డి, మల్లయ్య నంద్యాల మధు సుధన్ రెడ్డి, బొడిగె స్వామి, తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామస్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామదేవతల ఆశీస్సులు అందరికీ ఉండాలి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 25*



గ్రామ ప్రజలు రక్షకులుగా కొలిచే గ్రామదేవతల ఆశీస్సులు అందరికీ ఉండాలని అన్నారు నకిరేకల్ మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య,ఆదివారం మండలంలోని బెండలపహాడ్ గ్రామంలో నిర్వహించిన ముత్యాలమ్మ గుడి,బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అందరు బాగుండాలని కోరుకున్నారు.ఆయన వెంట నాయకులు కొండూరు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేణికి ఘన నివాళులు అర్పించిన



*చిట్యాల, మే 25, ప్రభాతవార్త*

కష్టజీవుల పక్షాన నిలబడి పోరాడేది కమ్యూనిస్టు లేనని సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. ఆదివారం ఐద్వా పట్టణ మాజీ అధ్యక్షురాలు కొంపెల్లి శ్రీవేణి సంతాప సభలో ఆయన మాట్లాడుతూ కడవరకు కమ్యూనిస్టు కార్యకర్తగా పని చేసిన శ్రీ వేణి, తండ్రి గజం పాండురంగయ్య కూడా సిపిఎం నాయకుడిగా పుట్టపాక మంచి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. శ్రీ వేణి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఆయన జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, వివిధ ప్రజా సంఘాల నాయకులు జిట్ట కృష్ణ, చింతపల్లి కృష్ణయ్య, ఆమె కొంపెల్లి రమేష్, కుమారులు అచ్యుత్, అక్షయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి



*చిట్యాల, మే 25, ప్రభాతవార్త*

చిట్యాల మండలం బి ఆర్ పార్టీ నాయకుడు చిత్రగంటి ప్రవీణ్ వివాహము ఆదివారం చిట్యాల పట్టణంలో జరిగింది. నూతన దంపతులను మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆశీర్వదించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జడల ఆది మల్లయ్య యాదవ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండే సైదులు, కోనేటి కృష్ణ, జిట్టా బొందయ్య, జిట్టా శేఖర్, బొబ్బల శివ శంకర్ రెడ్డి, పోలేపల్లి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## భక్తి శ్రద్ధలతో గురుద్వార్ ప్రారంభోత్సవం



*చిట్యాల, మే 25, ప్రభాతవార్త*

పట్టణంలో నూతనంగా నిర్మించిన గురుద్వార్ ను ఆదివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ వేడుకలో గురుద్వారా నిర్వాహకులు సంత్ సింగ్ మరియు దిలీప్ సింగ్,కిర్పాల్ సింగ్, అంగద్ సింగ్, ధర్మేందర్ సింగ్, ఎమ్మెల్యే వెంట కోమటిరెడ్డి చినవెంకటరెడ్డి, పోకల దేవదాసు, కనకదుర్గ దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు, కోనేటి కృష్ణ, కోనేటి ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

## అండర్ పాస్ ల కోసం ఎమ్మెల్యేకు వినతి

*చిట్యాల, మే 25, ప్రభాతవార్త*



చ్రిట్యాల పట్టణంలో ప్లైఓవర్ చేపట్టిన బ్రిడ్జ్ కు సంబంధించిన అండర్ పాస్ లు అవసరమైన చోట నిర్మాణం చేపట్టాలని కోరుతూ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కు వినతిపత్రం అందచేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి హామీ ఇచ్చారు. వివిధ పార్టీల నాయకులు మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, చికిలం మెట్ల అశోక్, మాసా శ్రీనివాస్, నారా బోయిన శ్రీనివాస్, గ్యార మారయ్య, ఏళ్ల బయన్న, బొబ్బల రామ్ రెడ్డి, ఏర్పుల రమేష్, వ్యాపారస్తులు శివకోటి యాదగిరి, గంజి వెంకటేష్, గంజి శ్రీరామ్, బెలిద సత్యనారాయణ తదితరులు ఉన్నారు.




## పలు శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల



*నకిరేకల్. ప్రభాతవార్త .మే 25*

నకిరేకల్ పట్టణంలో మేడి వెంకటేశం కుమారుడు వివాహానికి మాజీ వార్డ్ నెంబర్ గంగాధర్ పద్మ వెంకటేశ్వర్లు కుమారుడు సైదిరెడ్డి కుమారుడు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిమరియు నకిరేకల్ పట్టణంలోని లక్ష్మీ ్మ సుజాత ఫంక్షన్ హాల్ లో జరిగిన పారల రవి కుమార్తె కుమారుని నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమం హాజరై చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ అరూరి వెంకటేశ్వర్లు రాఘవరెడ్డి లింగాల వెంకన్న లక్ష్మీ ్మనారాయణ వెంకన్న గౌడ్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## ఎస్. పి. ఆర్. విద్యార్థుల ప్రతిభ

*నకిరేకల్: ప్రభాతవార్త. మే 25*




20 24 25 విద్యా సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ్ర్త్ర ఎంట్రన్స్ పరీక్ష లో ఎస్ .పి .ఆర్ .హై స్కూల్ విద్యార్థుల తమ ప్రతిభను చాటారు. పి. యామిని .152 ర్యాంక్ .హర్షవర్దన్ రెడ్డి. 253. వ ర్యాంక్. కె. జ్యోతి .260 ర్యాంక్ సాధించి ఎస్. పి. ఆర్. పాఠశాల రెగ్యులర్ లో అయినా పౌండేషన్ లో నైనా మేమే నెంబర్ వన్ అని తమ సత్తా వీరిని పాఠశాల విజనం శ్రీపతి రెడ్డి. చైర్మన్. ఆ లుగుబెల్లి .కరుణాకర్ రెడ్డి. అకాడమిక్ డైరెక్టర్ శ్రీ సుందరి శివ రామకృష్ణ .మరియు పాఠశాల ప్రిన్సిపాల్ కన్నయ్య గౌడ్ వారిని అభినందించారు

## కేంద్ర మంత్రిని కలిసిన నాయకులు



*చిట్యాల, మే 25, ప్రభాతవార్త*

చిట్యాల పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న ప్లై ఓవర్ నిర్మాణంలో భాగంగా బస్టాండ్ సమీపంలో, వనిపాకల రోడ్డులో అండర్ పాస్ నిర్మించాలని కోరుతూ కేంద్రం బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్, బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర నాయకులు రుద్రవరం లింగస్వామి, బిజెపి నాయకులు కందాటి చంద్రారెడ్డి, ముక్కామల పరమేష్, ఘటోజు నరేంద్ర చారి, ఆగు అశోక్, గంజి శ్రీరామ్, కే వెంకన్న, గడ్డం గోవర్ధన్, జెల్లా విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘతంతో రెండు పాడి గేదెల మృతి

*డిండి, మే 25, ప్రభాత వార్త*

ఆదివారం తవక్లాపూర్ గ్రామంలో నూకం రమణమ్మ, నూకం పార్వతమ్మ గేదెలు మధ్యాహ్నం 1 గంటల 30 నిమిషాలకు విద్యుత్ వైర్లు తెగి పడడంతో గేదెలు మేత మేస్తూ తెగిపడిన విద్యుత్ వైర్లను తాకడంతో రెండు పాడి గేదెలు మృత్యువాత పడ్డాయి వెటర్నరీ డాక్టర్ మరియు విద్యుత్ అధికారులకు సమాచారాన్ని ఇవ్వడం జరిగింది.పాలు ఇచ్చే రెండు గేదెలు మృతి చెందడంతో ఆ కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

## గిరిజనులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

*హాలియా, ప్రభాతవార్త, మే 25:*

గిరిజన ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని శాసన మండలి సభ్యులు కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. ఆదివారం హాలియా విశ్రాంతి ఉద్యోగుల భవన్లో టీఆర్జీఎస్ రాష్ట్ర విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతులు టి ఆర్ జె ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర శంకర్ నాయక్ అధ్యక్షతన నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి తీసుకొచ్చి గిరిజన రైతుల భూ సమస్యలను శాశ్వత పరిష్కారం చూపుతోందని అన్నారు. అందులో భాగంగానే తిరుమలగిరి సాగర్ పైలెట్ ప్రాజెక్టుగా ఎన్నుకొని ప్రభుత్వ కాంధీ శీకులు, ఫారెస్టు, భూముల పట్టాలు ఇచ్చే కార్యక్రమం శ్రీకారం చుట్టిందని రాష్ట్రవ్యాప్తంగా రైతుల భూ సమస్యలను పరిష్కారం చేస్తుందని గుర్తు చేశారు. గిరిజనులను ఐకమత్యంతో గిరిజన నాయకులు ముందుకు నడిపించి హక్కుల సాధన కోసం పోరాడాలని అన్నారు . అదేవిధంగా నల్గొండ శాసనమండలి సభ్యులు మంకెనా కోటిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం తీసుకున్న అంశాలు 10!! రిజర్వేషన్ అమలు చేయాలని తండాలను రెవెన్యూ గ్రామపంచాయతీలుగా గుర్తించాలని న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కారం చేయాలని అన్నారు. శీగి లకు అంబేద్కర్ ఓవర్సీస్ పథకం ద్వారా విదేశాల్లో చదువు తున్న విద్యార్థులకు 25 లక్షలు ఇచ్చేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. అటవీ భూములు పట్టాలు పొందిన



రైతులకు నీటి వసతి, పెట్టుబడి సహాయం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భూడియా బాబు పీఠాధిపతి భగవాన్ నాయక్ , టీఆర్ఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ధీరావత్ రవి నాయక్ , కాంగ్రెస్ పార్టీ, గిరిజన సంఘం సీనియర్ నాయకులు రామవత్ శంకర్ నాయక్, రిటైర్డ్ డిటిడిఓ లాల్ సింగ్ నాయక్ న్యాయవాధి రమావత్ లలితా భాయ్, టిఆర్జిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రమావత్ జవహర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంగోత్ వెంకన్న నాయక్, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చంద్రుడు నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మేరావత్ రాగ్య నాయక్, సంఘం జిల్లా అధ్యక్షులు దీరవత్ శ్రీను నాయక్, జిల్లా ప్రధాన కార్యాదర్శి పాలత్య సురేష్, భాస్కర్ నాయక్, అశోక్ నాయక్, లాలూ నాయక్, రమేష్ నాయక్, రాజు నాయక్, శ్రీను నాయక్, సురేష్ నాయక్, రాజ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## 31న జలవిహార్ జర్నలిస్టు జాతర ను జయప్రదం చేయాలి

*హాలియా, ప్రభాతవార్త, మే 25:*

ఈ నెల 31 న హైదరాబాద్ జలవిహార్ లో టీజే ఎఫ్ 25 వ ఆవిర్భావ రజతో త్సవ మహాసభకు జిల్లా నలుమూ లల నుండి జర్నలిస్టులు పెద్ద ఎత్తు న తరలివచ్చి జర్నలిస్టుల జాతర మహాసభను జయప్రదం చేయాల ని టీయూడబ్ల్యూజే 143 గుండ గోని జయశంకర్ గౌడ్ పిలుపుని చ్చారు. ఆదివారం హలియా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌ స్ లో ఏర్పాటు చేసిన టీయూడ బ్ల్యూజే 143 నియోజకవర్గస్థాయి జర్నలిస్టుల విస్తృత సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా యూనియ న్ అధ్యక్షులు హాజరై జర్నలిస్టు ల ను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ముందు తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ నాయకత్వంలో 2001 మే 31న టీజేఎఫ్ ఏర్పాటై అన్ని వర్గాల ప్రజలను గొడుగు కిం దికి తీసుకువచ్చి ప్రత్యేక రాష్ట్ర ఉ ద్యమాన్ని ముందుకు నడిపిరాష్ట్ర సాధనలో ప్రముఖ పాత్ర పోషించిం దని ఆయన వివరించారు. జర్నలిస్టులందరిని ఒక గూటికి చేర్చి జర్నలి స్టుల సమస్యలపై సుదీర్ఘ చర్చ జర పడానికి మహాసభ వేదిక కానుంద ని తెలిపారు. నల్లగొండ జిల్లా నుంచి అన్ని, నియోజకవర్గాలు మండలాల వారిగా భారీ సంఖ్యలో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనే విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాలెంక గురుపాదం, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పోలగోని లక్షీ మ్రకాంత్ గౌడ్, యూ నియన్



ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి సల్వాది జాన య్యా, జిల్లా కార్యదర్శి మనాది రవీందర్, లట్టుపల్లి కాశి, నాగా ర్జునసాగర్ నియోజకవర్గ టియు డబ్ల్యూజే 143 అధ్యక్షులు దోరేపల్లి ప్రసన్నకుమార్, ప్రధాన కార్యదర్శి కొట్టే సైదులు, జర్నలిస్టులు , ఖమ్మంపాటి గురవయ్యా, వనమాల కోటేష్, పడిశాల సైదులు, గాలి లింగారెడ్డి, రేపురి దశరథ, నంది బిక్షం,పాక సుధాకర్, మీడియా జర్నలిస్టులు రామావత్ నరేష్, రవీందర్ రెడ్డి, కే సైదయ్యా, చందు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## పర్వేదుల గ్రామంలో కోలాట కార్యక్రమాన్ని ప్రారంభించిన బుసిరెడ్డి

*పెద్దవూర మే 25 ప్రభాతవార్త*

మండలంలోని పర్వేదుల గ్రామంలోని యస్.సి కాలనీ యూత్ ఆహ్వానం మేరకు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి హాజరై కోలాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం కోలాటం మహిళలను, గ్రామ పెద్దలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, అనుముల మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి,పర్వేదుల తాజా మాజీ సర్పంచ్ దండ మనోహర్ రెడ్డి, సీనియర్ నాయకులు మేరెడ్డి జైపాల్ రెడ్డి,నెల్లికల్ తాజా మాజీ సర్పంచ్ పమ్మి జనార్ధన్ రెడ్డి,ఇంద్రకంటి వెంకటయ్యా, మాజీ సర్పంచ్ దుబ్బ రవి, మాజీ సర్పంచ్ ఈటల శ్రీను, నీలకంఠ్ల నాగార్జున, పర్వేదుల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తిప్పర్తి లో అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి కోమటిరెడ్డి

*మే 25 ప్రభాతవార్త తిప్పర్తి*

తిప్పర్తి మండల కేంద్రంలోని ఇటీవల ప్రారంభించిన అభివృద్ధి పనులను ఆదివారం రాష్ట్ర రోడ్డు భవనాల సినిమా ఫోటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పరిశీలించారు తిప్పర్తి మండల కేంద్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులను తిప్పర్తి మండల యు వజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం సుధీర్ ని అడిగి తెలుసు కున్నారు మండల కేంద్రాన్ని అన్ని రంగాల్లో



అభివృద్ధి పథంలో ముందుంటుందని స్థానిక నాయకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో. డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి. నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్. తిప్పర్తి తాజా మాజీ ఎంపీటీసీ పల్లె ఎల్లయ్య. మాజీ సర్పంచ్ గుండా సత్యనారాయణ. మైనార్టీ మండల నాయకులు మహ్మద్ గౌస్ పాషా తదితరులు ఉన్నారు

## సామాల యాదగిరి ఉపాధ్యాయులకు స్ఫూర్తి ప్రదాత

*హాలియా, ప్రభాతవార్త, మే 25:*

సామాల యాదగిరి ఉపాధ్యాయులకు స్ఫూర్తి ప్రదాత అని పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మందా సైదులు రావు గౌతమ్ అన్నారు. ఆదివారం హాలియాలో యాదగిరి 23వ వర్ధంతిని పి ఆర్ టి యు టి ఎస్ అనుముల తిరుమలగిరి పెద్దవూర మండలాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం ఉపాధ్యాయుల వృత్తి నిబద్ధతను పెంపొందించేందుకు విద్యారంగా సమగ్ర అభివృద్ధి కోసం ఆయన ఎనలేని సేవలు అందించాలని కొనియాడారు. కార్యక్రమంలో అనుముల మండల ప్రధాన కార్యదర్శి చెన్ను



వెంకటరెడ్డి, తిరుమలగిరి సాగర్ మండల అధ్యక్షులు మొక్క పరుశ్ రామ్ గౌడ్, పెద్దవూర మండల ప్రధాన కార్యదర్శి నారాయణదాసు, దుర్గా ప్రసాద్, జిల్లా బాధ్యులు కుంచం హరివర్ధన్, కన్మంతరెడ్డి, జైపాల్ రెడ్డి, నలబోతు వెంకన్న, యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## 200 ,223 బ్యాచుల పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*తిరుమలగిరి మే 25 ప్రభాతవార్త.*



తిరుమలగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత ఉన్నత పాఠశాలలో 20022003 పదోతరగతి చదివిన పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులు శ్రీరామ్ శ్రీనివాసులు సార్ మల్లయ్య సార్ వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కుమార్ స్వామి, జి. రమేష్, వీర మల్లు, రఘు,లింగయ్య యాదవ్ కోలా రమేష్ గౌడ్ సంపత్ పురుషోత్తం బద్రి కుమార్ శేఖర్ రేణుక, విజయ్, మల్లయ్య తదితరులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

## పద్మశాలీ పట్టణ అధ్యక్షుడిగా బొడ్డు గోవిందరావు ఎన్నిక

*హుజూర్‌నగర్‌టౌన్ మే 25 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణ పద్మశాలీ సంఘం అధ్యక్షుడిగా బొడ్డు గోవిందరావును ఆ సంఘ నాయకులు ఆదివారం ఎన్నుకున్నారు. పట్టణంలోని పద్మశాలీభవనంలో జరిగిన పద్మశాలీ సంఘం నాయకుల ఆత్మీయ సమావేశంలో నూతన అధ్యక్షుడిగా ఆయనను ఏకగ్రీవంగా సంఘ నాయకులు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతనఅధ్యక్షుడిగా నియమించబడిన బొడ్డు గోవిందరావు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన పట్టణంలోని ముఖ్య నాయకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. పద్మశాలీ సంఘం అభివృద్ధి, కళ్యాణ మండపం అభివృద్ధికి అందరి నాయకుల సహకారంతో శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు. పద్మశాలీ భవనంలో మెరు గైన మౌలిక వసతులు కల్పి ంచి భవనాని ్న వివాహాది శుభాకార్యాలకు అన్ని విధాలుగా ఉపయోగపడేలా నిధుల సేకరణ చేసి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ప ట్టణంలోని వివిధ రంగాల్లో ఉన్న పద్మశాలీలు సంఘ భవనం అభివృద్ధి కోసం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సిలువేరు అంజయ్య,నామని కుమారస్వామి,మిర్యాల యాదగిరి,శ్రీరాం వెంకన్న,ముశం వెంకటేశ్వర్లు,ధీకొండ లక్ష్మినారాయణ,చిన్నం వీరమల ్లు,గంజి శివ,కలకొండ సైదులు, ముశంసత ్యనారాయణ,క ోటేశ్వరరావు,ఉదారి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# ఫలితాలపై పట్టు సాధిస్తున్న ప్రభుత్వ పాఠశాలలు

**-90 శాతం పైగా ఫలితాలను సాధించిన పాలకీడు ప్రభుత్వ పాఠశాలలు.**

**-.ప్రభుత్వ పథకాలతో మెరుగైన సౌకర్యాలు**



*పాలక వీడు, మే 25, ప్రభాతవార్త*

:ఉపాధ్యాయుల మెరుగైన బోధన, విద్యార్థుల కృషి పట్టుదల వెరసి పాలకీడు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు మెరుగైన ఫలితాలను సాధిస్తున్నాయి. ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి మెరుగైన బోధనను అందించడంతో ఫలితాల్లో పట్టు సాధిస్తున్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ వారి భవిష్యత్తుకు మెరుగైన పునాదులను వేయటంలో ఉపాధ్యాయులు సత్ఫలితాలు రాబడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఎన్నడూ లేని విధంగా ఉత్తమ ఫలితాలను సాధించడంతో మండలంలోని ఉన్నత పాఠశాలలో మన ఊరు మనబడి కార్యక్రమం కింద చేపట్టిన టాయిలెట్స్ అసంపూర్తిగా ఉన్నాయి. దాతల సహకారంతో ఉన్నత పాఠశాలలో ఒక బోరు పైప్లైన్ వేయించడంతో తాగునీటి సౌకర్యానికి ఇబ్బంది లేకుండా ఉంది. మండలంలోని అన్ని పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల క్రింద పూర్తి స్థాయిలో బాలబాలికలకు వేరువేరుగా మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయింది. అదేవిధంగా మంచినీటి సౌకర్యం కూడా పూర్తిస్థాయిలో ఉంది. నియామకం జరిగింది. దీనివలన అన్ని సబ్జెక్టుల బోధనకు పూర్తిస్థాయి ఉపాధ్యాయ బృందం ఉంది. తద్వారా ఎటువంటి అసౌకర్యం లేకుండా బోధన కొనసాగుతోంది. ..మండల విద్యాధికారి కాటయ్య: పాలకవీడు మండలంలో ఫలితాలు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఈ సంవత్సరం సాధించాము. మండలంలో ఉన్న కేజీబీవీ లో జిల్లా స్థాయి ర్యాంకు 564 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలల్లో నమ్మకాన్ని పెంచింది. ఈ విద్యా సంవత్సరానికి గాను వృత్యంతర శిక్షణ







అందరి దృష్టిని ప్రభుత్వ బడుల వైపు మళ్ళిస్తున్నారు. ప్రభుత్వం విద్యా వ్యవస్థకు అందిస్తున్న అనేక పథకాలు సద్వినియోగం చేసుకుంటూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచుకునే మార్గంలో మండలంలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు తీరు అందరి మన్ననలను పొందుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలతో పాటు మంచి విద్యాబోధన అందిస్తుండడంతో మండలంలోని ప్రజలు తల్లిదండ్రులు విద్యార్థులు చూపు ప్రభుత్వ పాఠశాల వైపు పడుతుంది. మండలంలో ప్రభుత్వ పాఠశాలల పనితీరు, సాధిస్తున్న ఉత్తమ ఫలితాల తో ఆదర్శంగా నిలుస్తున్నాయి. పాలకవీడు మండలంలో ఒక కేజీబీవీ మూడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 30 ప్రాథమిక పాఠశాలలో ఉన్నాయి. పాలకవీడు ప్రభుత్వ లింగాపురం గ్రామంలో మాత్రం కాంట్రాక్టర్ కి ప్రభుత్వానికి మధ్య సయోధ్య కుదరకపోవడంతో బిల్లులు మంజూరు కాక పూర్తిస్థాయి మరుగుదొడ్ల నిర్మాణం జరగలేదు. పాలకవీడు మండలంలోని మూడు ఉన్నత పాఠశాలలో ఉత్తీర్ణత 90 శాతానికి పైగా నమోదు కావడంతో ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో నమ్మకం పెరిగింది. మండలంలో 1600 మందికి పైగా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారు. గతంలో నాలుగు ఐదు మండలాలకు కలిపి ఒక మండల విద్యాధికారి ఉండడంతో ప్రభుత్వ పాఠశాలలో కొన్ని సమస్యలు నెలకొన్నాయి. కానీ ప్రస్తుతం పాలక వీడు మండలానికి పూర్తి స్థాయి మండల విద్యాధికారి రావడంతో విజయవంతంగా పాఠశాలల నిర్వహణ కొనసాగుతోంది. ఈ మండలానికి సంబంధించి 2024 డీఎస్సీ లో అత్యధికంగా 25 మంది ఉపాధ్యాయులు 100!! హాజరుతో పూర్తి చేసుకున్నాం. ప్రతిరోజు రెండు పాఠశాలలు సందర్శించి పాఠశాలల్లో ఉన్న మౌలిక వసతులు విద్యార్థుల అభ్యసన స్థాయిని తెలుసుకుంటున్నాము. మండలంలో పూర్తిస్థాయి ఉపాధ్యాయ నియామకం జరిగింది. కేవలం మండలంలోని బోత్తలపాలెం ఉన్నత పాఠశాలలో ఒక హిందీ పండిట్, పి ఈ టి ఉపాధ్యాయుల నియామకం జరగాల్సి ఉంది. సెలవు రోజుల్లో సైతం పాఠశాలను సందర్శిస్తూ అన్ని వివరాలను తెలుసుకుంటూ ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతికి కృషి చేస్తున్నాం. మండలంలోని కృష్ణపట్టే లో ఉన్న గంగాభవానిపురంలో ఉన్న ప్రాథమిక పాఠశాల మాత్రం విద్యార్థుల సంఖ్య లేకపోవడంతో మూతపడింది. అది మినహాయించి మండలంలోని అన్ని పాఠశాలలో ఆదర్శవంతంగా విద్యార్థుల భవిష్యతే లక్ష్యంగా నడుస్తున్నాయి.

# రైతులు విత్తనాలు వేయడానికి సిద్ధం

**.కురుస్తున్న వర్షాలతో రైతుల కళ్లల్లో ఆనందం**

**దుక్కులు దున్నుతున్న రైతులు**

**భవిష్యత్తు పంటలపై ఆశలు,మంచి దిగుబడులు వస్తాయన్నా ఆశాభావం**



*చండూరు రూరల్,25మే,ప్రభాతవార్త:*

రోహిణీ కార్తె రావడంతో మబ్బులు పట్టి వర్షాలు కురవడంతో రైతుల కళ్లలో ఆనందోత్సవాలు వెల్లివిరుస్తున్నాయి. ఎన్నో రోజులుగా ఎండవేడికి విలవిలలాడుతున్న పంటపొలాలు ఇప్పుడు చినుకు పడుతుండటంతో పల్లె ప్రజలు, రైతులు చిరునవ్వులతో ఉన్నారు. రైతులందరూ ట్రాక్టర్ల సహాయంతో దుక్కులు దున్నిస్తున్నారు. కొంతమంది రైతులు ఇప్పటికే విత్తనాలు వేయడానికి సిద్ధంగా ఉన్నారు. మరికొంతమంది వర్షాలుపెద్దగా పడితే విత్తేటం దుకు సిద్ధంగా ఉన్నారు. ఈసారి ఋతుపవనాలు మామూలుకంటే ముందే రావడం, వర్షాలు కురుస్తుండటంతో రైతులు విత్తనషాపుల చుట్టూ తిరిగి మంచి విత్తనాలు ఇంటికి తీసుకుని వస్తున్నారు. అచ్చులుతోలి విత్తనం వేయడానికి రైతులు సిద్ధంగా ఉన్నారు. పొలంలో మట్టివాసన, తడిసిన పాదాలు, చేతిలో నాట్లు ఇవన్నీ రైతు జీవితంలో కొత్త ప్రారంభానికి సంకేతాలు. కొద్దిరోజులుగా వర్షాలకోసం ఎదురుచూసిన రైతులు ఇప్పుడు భవిష్యత్తు పంటలపై ఆశలు పెట్టుకుని నిత్యం కష్టపడుతున్నారు. వ్యవసాయ శాఖ అధికారులుకూడా ఈ సీజన్కు అవసర మమైన విత్తనాలు, ఎరువుల సరఫరా త్వరితగతిన జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులకు సకాలంలో మద్దతు అందించేందుకు ప్రభుత్వ యంత్రాంగం కూడా సిద్ధంగా ఉందని అన్నారు. ఈ వర్షాలు ఇలాగే కొనసాగితే ఈ ఖరీఫ్ సీజన్లో మంచి దిగుబడులు వస్తాయని, రైతుల ఆర్థిక పరిస్థితి కొంత మెరుగు పడుతుందని అభిప్రాయపడుతున్నారు వ్యవసాయ నిపుణులు. యాసంగిలో చాలా వరకు నీళ్లులేక వరి పంటలు ఎండిపోయి అన్నదాతలు దిగాలుపడి పంట చేతికిరాక, చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక అయోమయంలో పడిపోయారు. నేడు సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండి తమ ఆర్థికపరిస్థితి మెరుగుపడుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. వాన చినుకులు నేలనేకాదు మనసులు కూడా తడిపేస్తాయి. ప్రతి చినుకు, ప్రతి విత్తనం ఆశల కాంతులు. ఇప్పుడు రైతులు మళ్లీ మట్టిలో నమ్మకం పెట్టుకుని తమ రాబోయే పంటలపై ఆశగా ఎదురుచూస్తున్నారు. వారి ఆశలు నెరవేరేలా వరుణదేవుడు కరుణించి వర్షాలు బాగా కురిసి, పంటలు బాగా పండి నేలతల్లిని నమ్ముకున్న రైతన్నల జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలని కోరుకుందాం...

# మరణానంతరం ప్రశాంతత ఎక్కడ...

- స్మశానవాటికలు లేక ఇబ్బందులు
-దహన సంస్కారాలు నిర్వహించాలంటే స్థలం లేక ఇబ్బందులు
-అధికారులు,ప్రజా ప్రతినిధులు స్పందించాలని ప్రజల వేడుకోలు



*చండూరు,25మే,ప్రభాతవార్త:*

చండూరు మున్సిపాలిటలో గల 3వ వార్డులో జనాభా పెరిగినప్పటికీ రాజకీయ నాయకులు మారుతున్నా ప్రజల ముఖ్యమైన అవసరం మాత్రం ఇప్పటికీ తీరలేదు. ఊరిలో ఎవరైనా చనిపోతే అంత్యక్రియలు నిర్వహించడానికి స్మశానవాటిక లేక రోడ్డు పక్కన లేదా సొంత వ్యవసాయ భూములు ఉంటే అక్కడే నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. చండూరు మున్సిపాలిటీలో గల 3వ వార్డులో లక్కినేనిగూడెంలో స్మశానవాటికలు లేక చాలా సంవత్సరాలనుండి తీవ్రమైన అవస్థలు పడుతూ సమస్యను ఎదుర్కొంటున్నారు. నాడుచండూరు గ్రామపంచాయతీలో ఉన్నా, నేడు చండూరు మున్సిపాలిటీ ఏర్పడి ఆరు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ స్మశానవాటిక లేదు. గ్రామంలో ఎవరైనా మరణించిన సమయంలో స్మశానవాటిక లేక ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ విషయమై అనేకమార్లు అధికారులకు విజ్ఞాపన పత్రాలు ఇచ్చినా స్పందనలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. తక్షణమే సంబందిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి, స్మశానవాటిక ఏర్పాటు చేయాలని ప్రజలు వేడుకొంటున్నారు. 7

# పిఎం మన్‌కి బాత్ వీక్షించిన నేతలు



*చండూరు,25మే,ప్రభాతవార్త:*

భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ 122వ మన్‌కి బాత్ కార్యక్రమానిన చండూరు మున్సిపాలిటీలోని 223,229 బూతులో ఆదివారం బిజెపి నాయకులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపాలిటీ అధ్యక్షులు పందుల సత్యంగౌడ్, సింగిల్‌విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతరాజు శ్రీహరి, ప్రధాన కార్యదర్శులు భూతరాజు స్వామి, సోమశంకర్, సీనియర్ నాయకులు తడకమల్ల శ్రీధర్, పార్టీ ఉపాధ్యక్షులు కోమటి ఓకారం, కోశాధికారి మంచుకొండ సాగర్, కార్యవర్గ సభ్యులు వీమల్ల రామ్‌శెట్టి, మర్రి నరేష్, బూత్ అధ్యక్షులు తోకల రవీందర్, బోయపల్లి కిరణ్, నకరికంటి శ్రీనులు ఉన్నారు.

# దైవ చింతనతో మానసిక ప్రశాంతత



*చింతపల్లి,25మే,ప్రభాతవార్త:*

చింతపల్లి మండలం తక్కెళ్లపల్లి గ్రామంలో రజకసంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఈదమ్మ, మడేలయ్య, శీతాలమ్మ దేవాలయంలో విగ్రహాల ప్రతిష్టాపనోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బాలునాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దొంతం సంజీవరెడ్డి, కొండూరు పవన్ కుమార్, మాస భాస్కర్, గుండ్లపల్లి నర్సిరెడ్డి, ముద్దం రవీందర్‌గౌడ్, హరి నాయక్, మేతరి ఏసు, శేఖర్, గుణమోని కొండలు, రజక సంఘం నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో తిరంగ్ ర్యాలీ

*మాడుగులపల్లి, మే 25ప్రభాతవార్త*

మండల కేంద్రంలో, బిజెపి (భారతీయ జనతా పార్టీ) మండల అధ్యక్షుడు ఇటికాల జాన్ రెడ్డి ఆధ్వర్యంలో పహల్గామ ఉగ్రవాదుల దాడిలో,అమాయక టూరిస్టుల పై దుండగులు జరిపిన కాల్పులకు,ప్రతి చర్యగా పాకిస్తాన్ ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం ఉగ్ర మూఖలనుఅంత మొందించిన,భారత ఆర్మీ జవాన్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ను విజయవంతం చేసిన తిరంగ యాత్ర విజయోత్సవ ర్యాలీని నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గడ్డం వెంకటరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు బొమ్మ కంటి నరసింహ, జిల్లా యువమోర్చా నాయకులు కడియం సైదులు, మండల ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మణ్,ఉపాధ్యక్షులు ఆవుల చంటి, సోషల్ మీడియా కన్వీనర్ దారమల్ల




నాగరాజు, దాసరి యాదగిరి,రాజా వరపు గురుస్వామి, పల్నాటి రామిరెడ్డి పోరెడ్డి సత్యనారాయణ రెడ్డి, బోలగాని ప్రభాకర్ గౌడ్, బూత్ అధ్యక్షులు కడారి వెంకటరెడ్డి, నల్లబోతు సైదులు, చిమట మహేష్, తిరుమల రంజిత్ వీరస్వామి, వీరయ్య విద్యాసాగర్ యువత పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టి తీసుకుపోతా

## భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి





*భువనగిరి , మే 25 ప్రభాతవార్త :*

రైస్ మిల్లర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టి తీసుకుపోయి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు ..ఆదివారం ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మార్త వెంకటేశం ఆధ్వర్యంలో నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు .ఈ సందర్భంగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో రైస్ మిల్లర్స్ సమస్యలను పరిష్కరించేందుకు, ప్రభుత్వం నుంచి రావాల్సినటువంటి పెండింగ్ బకాయిలను ఇప్పించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. రైతులు పండించిన పంటను కొనేందుకు ఈసారి కొనుగోలు కేంద్రాలను ఎక్కువగా ఏర్పాటు చేసి రైతులకు ,రైస్ మిల్లర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. రైస్ మిల్లర్ల అసోసియేషన్ కు ఎల్లప్పుడూ నా సంపూర్ణ సహాయ సహకారాలు ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ జి.వీరారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అవేజ్ చిస్తి,రైస్ మిల్లర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గంపా నాగేందర్, వి.మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టి .చంద్రపాల్, రాష్ట్ర కోశాధికారి,జిల్లా అధ్యక్షులు మార్త వెంకటేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి కోట మల్లారెడ్డి,,జిల్లా కోశాధికారి గౌరిశెట్టి అశోక్, వివిధ జిల్లాల అధ్యక్షులు , రైస్ మిల్లర్స్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్స్ కాలనీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి

## -47వ వార్డు ఇంచార్జి మహమ్మద్ అలీమ్

*మిర్యాలగూడ, మే 25 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని డాక్టర్స్ కాలనీలో నెలకొన్న డ్రైనేజీ, ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారంచూపాలని 47వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మహమ్మద్ అలీమ్ కోరారు. అదివారం వార్డులో పర్యటించిన అలీమ్ మాట్లాడుతూ డాక్టర్స్ కాలనీలో డాక్టర్లు వైద్య సేవలు అందిస్తున్నందున నిత్యం పెద్ద సంఖ్యలో ప్రజలురాకపోకలు సాగిస్తుంటారని, పలు అసుపత్రుల నిర్వాహకులు విచ్చలవిడిగా వినియోగించిన సిరంజీలు, మెడికల్ వ్యర్థాలను రోడ్లపై పారేస్తున్నారని, దీనికి తోడు రోడ్లపై పారుతున్న మురుగు నీటితో దుర్గాందం వచ్చి తీవ్ర అసౌకర్యం కలుగుతుందన్నారు. అదే విధంగా ట్రాఫిక్ సమస్య కూడా ఉన్నందున మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్అర్, మున్సిపల్అధికారులు స్పందించి ఇస్లాంపురం డాక్టర్స్ కాలనీలో పారిశుద్ధ్యం, డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనిడిమాండ్ చేశారు. వార్డు పరిధిలో అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అలీమ్ కోరారు.వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ అదార్‌కార్డులు, రేషన్‌కార్డులు, రాజీవ్‌వికాసం, పెన్షన్ల దరఖాస్తులునమకూరుస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై వార్డు ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ, వార్డుఅభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు.



# విద్యార్థులు సమాజంలో మంచి పౌరులుగా గుర్తింపు పొందాలి

## -ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్యయాదవ్

*మిర్యాలగూడ, మే 25 ప్రభాతవార్త*

విద్యార్థులు సమాజంలో మంచి పౌరులుగా గుర్తింపు పొందాలని ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్యయాదవ్అన్నారు. అదివారం దామరచర్ల మండలం జడ్‌పిహెచ్‌ఎస్ వాడపల్లి పాఠశాలలో 2017-2018 సంవత్సరంలోవిద్యనభ్యసించిన విద్యార్థులు ఏడేళ్ల తర్వాత విద్యను బోధించిన ఉపాధ్యాయులు అడెపు శాంతకుమారి,సరోజ, కర్నాటి రాంరెడ్డి, బైరం శేఖర్, రజబలి నాగలక్ష్మి, గుడిపాటి కోటయ్యయాదవ్‌లను శాలువాలతో ఘనంగాసత్కరించారు.అనంతరం తమ బాల్య స్మృతులు గుర్తు చేసుకొని ఏడేళ్ల తర్వాత ఒకే వేదికపై చేరడం పట్ల అనందంవ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దుర్గారావు, త్రివేణి, మధుమతి, శ్రీనివాస్, దినేష్, నితిన్,నాగ సైదులు, నరేష్, స్వప్న, పావని, సమీనా, బడేసాబ్, సాజీదా, కిరణ్, అంజలి, శ్రావణ్, రామలింగం, నవీన్, వేణు,ఉమ, శివనాగలక్ష్మి, హరికృష్ణ, నరేష్, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.






# ఫాదర్ మరయ్యకు ఘనంగా వీడ్కోలు

*హుజూర్‌నగర్‌టౌన్ మే 25 ప్రభాతవార్త*



క్యాథలిక్ విశ్వాసులు ఏసుక్రీస్తు చూపిన ఆదర్శ సన్మార్గంలో నడుస్తూ దైవచింతనతోపాటు మన చుట్టూ ఉన్న తోటివారి పట్ల దయ, ప్రేమ గుణాలను కలిగి ఉండాలని పూర్వ విచారణ గురువు ఫాదర్ మరయ్య అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్ పట్టణంలోని సెయింట్ జోసెఫ్ చర్చిలో ఫాదర్ మరయ్య వీడ్కోలు అభినందన కార్యక్రమం నూతన విచారణ గురువుగా నియమించబడిన ఫాదర్ సాగర్ ఆధ్వర్యంలో స్థానిక క్రైస్తవ క్యాథలిక్ సోదర ప్రముఖులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఫాదర్ మరయ యకు క్రైస్తవ విచారణ సభ్యులు అంగులీకం బహుకరించి తమ అభిమానాన్ని దైవ చింతనను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఫాదర్ మరయ్య మాట్లాడుతూ క్యాథలిక్ గురువు జీవితం క్రీసు సేవకే అంకితమని, క్రీస్తు చూపిన సన్మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరించి సమాజంలో మంచి విలువలు పెంపొందేలా కృషి చేయాలన్నారు. హుజూర్‌నగర్ ప్రాంతంలో విచారణ గురువుగా 7 సంవత్సరాల కాలంలో తనకు అన్ని విధాలుగా సహకరించిన ప్రతి ఒక్కరికీ కృ తజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాథలిక్ విశ్వాసులు మరెడ్డి,సిస్టర్ జ్ఞానసుందరి,పుష్ప,మనీల్‌రెడ్డి,జాన్విస్,పాపిరెడ్డి,జేమ్స్,తేజస్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## -టిఆర్‌జిఎస్ జిల్లా అధ్యక్షులు శ్రీనునాయక్

*మిర్యాలగూడ, మే 25 ప్రభాతవార్త*




గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టిఅర్‌జిఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు ధీరావత్‌శ్రీనునాయక్ అన్నారు. అదివారం తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం(టిఅర్‌జిఎస్) ఉమ్మడి నల్లగొండ జిల్లాఅధ్యక్షుడిగా ధీరావత్ శ్రీనునాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గిరిజనులకుపదిశాతం రిజర్వేషన్ అమలు చేసేంత వరకు ప్రభుత్వంపై పోరాటం చేస్తానని, ఒజారాలు మాట్లాడే గోర్‌బోలి భాషనుజాతీయ భాషగా గుర్తించాలని, తండా గ్రామపంచాయతీలను రెవిన్యూ గ్రామపంచాయతీలుగా రాష్ట్ర ప్రభుత్వంప్రకటించాలన్నారు. తన ఎన్నికకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులుదీరావత్ రవినాయక్, ప్రధానకార్యదర్శి కుర్ర శంకర్‌నాయక్, అంబోతు వెంకన్న, జవహర్‌నాయక్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

# మంత్రుల సమక్షంలో మార్కెట్ మౌలిక వసతులపై సమీక్ష సమావేశం

నేరేడుచర్ల మే 21,ప్రభాతవార్త:



నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ లో మౌలిక వసతుల కల్పనపై రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి సమక్షంలో ఆదివారం హైదరాబాదులో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.నేరేడుచర్ల మార్కెట్ యార్డ్ లో బోర్‌వెల్ ఏర్పాటు మార్కెట్‌యార్డ్ వద్ద సిసిరోడ్డు, సిసి ప్లాట్‌ఫారమ్ నిర్మాణం,మార్కెట్‌యార్డు కు టవర్ లైట్లు,యార్డ్ విద్యుదీకరణ వీధి దీపాలతో కూడిన విద్యుత్ స్తంభాల ఏర్పాటు కార్యాలయ భవనంపై ఫర్నిచర్‌తో కూడిన చైర్మన్ చాంబర్‌తో పాటు కమిటీ సమావేశ హాల్ నిర్మాణల పై సమీక్ష సమావేశం దృష్టికి తెచ్చారు.ఈ సమావేశంలో నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహారావు, వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, మార్కెట్ కార్యదర్శి సన్నీ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కొడాలి పటయ్య, యలం చెరువు బాల్ రెడ్డి ,నల్లమల్ల రాకేష్ , మచ్చ శ్రీను, అనిరెడ్డి మధుసూదన్ రెడ్డి, అందే రామకృష్ణ , పగిడిపాటి సైదిరెడ్డి ,బాండవత్ శ్రీను,దండ సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నత్తనడకన పిఎం శ్రీ సైన్స్ ల్యాబ్ నిర్మాణపు పనులు

నేరేడుచర్ల మే 25, ప్రభాతవార్త:



నేరేడుచర్ల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఎం శ్రీ సైన్స్ ల్యాబ్ నిర్మాణపు పనులు నత్తనడకన సాగుతున్నాయి. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పి ఎం శ్రీ పాఠశాలగా ఎంపిక కాగా సైన్స్ లాబ్ నిర్మాణం కోసం 13.50 లక్షలు మంజూరు కాగా నిర్మాణపు పనులు చేపట్టారు. బేస్మెంట్, పిల్లర్ల నిర్మించి నిధుల కొరతతో గుత్తేదారు నిర్మాణపు పనులను నిలిపివేశారు. నిధుల కొరత తో పాటు ఇసుక కొరతతో నిర్మాణ పనులలో జాప్యం జరుగుతుందని సంబంధిత అధికారులు పేర్కొంటున్నారు. రానున్న విద్యా సంవత్సరం ప్రారంభ సమయానికైనా సైన్స్ ల్యాబ్ నిర్మాణం పూర్తి చేసి అన్ని హంగులతో విద్యార్థులకు సైన్స్ ల్యాబ్ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

### నిర్మాణం పనులు వేగవంతం చేస్తాం ఏఈ శ్రీనివాస్ రెడ్డి

సైన్స్ లాబ్ నిర్మాణానికి నిధుల కొరత లేదని స్లాబ్ వేసిన వెంటనే నిధులు విడుదల చేస్తామని గుత్తేదారుకు చెప్పినట్లు, నిర్మాణానికి కావలసిన కంకర ఇసుక సమకూరుస్తున్నట్లు రెండు మూడు రోజుల్లో నిర్మాణ పనులను చేపట్టనున్నట్లు ఏఈ శ్రీనివాసరెడ్డి తెలిపారు.

## చదరంగంతో విద్యార్థుల్లో మేధాశక్తి పెంపొందుతుంది: జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గందూరి



సూర్యాపేట టౌన్, మే 25, ప్రభాతవార్త:

చెస్ పోటీలతో విద్యార్థుల్లో మేధాశక్తి పెంపొందుతుందని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గందూరి కృపాకర్ అన్నారు. ఆదివారం టిటిడి కళ్యాణ మండపంలో ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి అండర్11,17 విభాగాలలో బాలబాలికలకు చెస్ పోటీలు నిర్వహించారు.ఈ పోటీల విజేతలకు షీల్డ్ లు, మెమెంటోలు జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గందూరి కృపాకర్ అందజేశారు.అనంతరం మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలలో గెలుపొందిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. విద్యార్థులు నేడు అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అండర్ 17 బాలుర విభాగంలో ప్రథమ బహుమతి లోకమాన్య చారి, ద్వితీయ బహుమతి అఖిలేష్, తృతీయ బహుమతి శ్యాముల్, నాలుగో బహుమతి లక్షీ మ్రనరసింహ, బాలికల విభాగంలో ప్రథమ బహుమతి ఇందిర, ద్వితీయ బహుమతి అనంత లక్షి మ్ర, తృతీయ బహుమతి రమ్య గెలుపొందారు. అండర్11 బాలుర విభాగంలో ప్రథమ బహుమతి దక్షి త్, ద్వితీయ బహుమతి జతిన్ రెడ్డి, తృతీయ బహుమతి దేవాన్ష్, బాలికల విభాగంలో ప్రథమ బహుమతి సింధు సునన్య, ద్వితీయ బహుమతి ఆరాధ్య గెలుపొందారు.ఈ కార్యక్రమంలో జిల్లా చెస్ అసోసియే షన్ కార్యదర్శి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీసాయి కుమార్, సంయుక్త కార్యదర్శి గడ్డం లింగారెడ్డి,కోశాధికారి వెంకట మురళి, బాణాల వెంకటే శ్వర్లు, మాద రమేష్, ఎస్.మురళీ,బిక్షం, సందీప్, కళ్యాణ్ పాల్గొన్నారు.

## సమాచార శాఖ కమిషనర్ పివిని కలిసిన ప్రసాదరావు

నేలకొండపల్లి, మే 25 ప్రభాతవార్త;తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషనర్ గా నియమితులైన సీనియర్ పాత్రికేయుడు పీవీ శ్రీనివాసరావు తొలిసారిగా శనివారం ఖమ్మం నగరం కు వచ్చారు. ఖమ్మం నగరం లోని ఐఎంఏ హాల్ లో పివి మిత్రబృందం ఆధ్వర్యంలో నూతన కమీషనర్ పివి శ్రీనివాసరావు ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పివి శ్రీనివాసరావు ను నేలకొండపల్లి ప్రెస్ క్లబ్ కార్యదర్శి బైరం ప్రసాద్ రావు

## ఫాదర్ మరయ్యకు ఘనంగా వీడ్కోలు



హుజూర్‌నగర్‌టౌన్ మే 25 ప్రభాతవార్త:

క్యాథలిక్ విశ్వాసులు ఏసుక్రీస్తు చూపిన ఆదర్శ సన్మార్గంలో నడుస్తూ దైవచింతనతోపాటు మన చుట్టూ ఉన్న తోటివారి పట్ల దయ, ప్రేమ గుణాలను కలిగి ఉండాలని పూర్వ విచారణ గురువు ఫాదర్ మరయ్య అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్ పట్టణంలోని సెయింట్ జోసెఫ్ చర్చిలో ఫాదర్ మరయ్య వీడ్కోలు అభినందన కార్యక్రమం నూతన విచారణ గురువుగా నియమించబడిన ఫాదర్ సాగర్ ఆధ్వర్యంలో స్థానిక క్రైస్తవ క్యాథలిక్ సోదర ప్రముఖులు నిర్వహించారు. ఫాదర్ మరయ్యకు క్రైస్తవ విచారణ సభ్యులు అంగులీకం బహుకరించి తమ అభిమానాన్ని దైవ చింతనను ప్రదర్శించారు.ఫాదర్ మరయ్య మాట్లాడుతూ క్యాథలిక్ గురువు జీవితం క్రీస్తు సేవకే అంకితమని, క్రీస్తు చూపిన సన్మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరించి సమాజంలో మంచి విలువలు పెంపొందేలా కృషి చేయాలన్నారు. హుజూర్‌నగర్ ప్రాంతంలో విచారణ గురువుగా 7 సంవత్స రాల కాలంలో తనకు అన్ని విధాలుగా సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞ తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాథలిక్ విశ్వాసులు మరెడ్డి, సిస్టర్ జ్ఞాన సుందరి,పుష్ప,మనీల్‌రెడ్డి,జాన్విస్,పాపిరెడ్డి,జేమ్స్ ,తేజస్ పాల్గొన్నారు.

## 30న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలి

*నేలకొండపల్లి, మే 25 ప్రభాతవార్త:*

ఈనెల 30వ తేదీన ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షి ంచాలని, కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన జిల్లా కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కేవీ రామిరెడ్డి పిలుపు నిచ్చారు. ఆదివారం ఆసంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తుందని ఆయన ఆరోపించారు. ఉపాధి హామీ పనికి రోజుకు రూ.600లు కూలి ఇవ్వాలని, ప్రతి కుటుంబానికి 200 రోజుల పాటు పని దినాలు కల్పించాలని, కొత్త జాబ్ కార్డులు మంజూరు చేయాలని, పని చేసే ప్రదేశం లో భార్యా భర్తలకు గడ్డపార, తట్ట, కొడవలి, గొడ్డలి లాంటి వస్తువులు అందజేయాలన్నారు. ఆధార్ కార్డుతో లింకు, ఆన్లైన్ పేమెంట్ చెల్లింపులు, కొలతలు ఆధారంగా వేతనాలు ఇచ్చే పద్ధతిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ సమస్యల పరిష్కారం కోసం జరిగే కలెక్టరేట్ ముట్టడిలో వ్యవసాయ కూలీలు, రైతులు, కార్మికులు, అన్ని వర్గాల ప్రజానీకం వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు తమ సంఘాల తరఫున వ్యవసాయ కార్మిక సంఘానికి కూలీలకు తమ సంపూర్ణ మద్దతు తెలియజేసేందుకు కలెక్టరేట్ ముట్టడిలో పాల్గొంటామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కట్టెకోల వెంకటేశ్వర్లు, గడిపూడి వెంకటేశ్వర్లు (స్వామి),!! బొడ్డు ఆంజనేయులు, యడవల్లి సైదమ్మ, తాళ్లపల్లి బేబీరాణి, తాళ్లపల్లి రమాదేవి, గంజికుంట్ల వెంకటయ్య, ధీరావత్ నాగేశ్వరరావు, కొలికిపొంగు వెంకటనర్సు, కోలీకపొంగు లక్ష్మణ్, పొట్టపింజర పుల్లయ్య, తిరుపతిరావు, సామల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.




## పద్మశాలీ పట్టణ అధ్యక్షుడిగా బొడ్డు గోవిందరావు ఎన్నిక

హుజూర్‌నగర్‌టౌన్ మే25, ప్రభాతవార్త:



హుజూర్‌నగర్ పట్టణ పద్మశాలీ సంఘం అధ్యక్షుడిగా బొడ్డు గోవిందరావును ఆ సంఘ నాయకులు ఆదివారం ఎన్నుకున్నారు. పట్టణంలోని పద్మశాలీభవనంలో జరిగిన పద్మశాలీ సంఘం నాయకుల ఆత్మీయ సమావేశంలో నూతన అధ్యక్షుడిగా ఆయనను ఏకగ్రీవంగా సంఘ నాయకులు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతనఅధ్యక్షుడిగా నియమించబడిన బొడ్డు గోవిందరావు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన పట్టణంలోని ముఖ్య నాయకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. పద్మశాలీ సంఘం అభివృద్ధి, కళ్యాణ మండపం అభివృద్ధికి అందరి నాయకుల సహకారంతో శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు. పద్మశాలీ భవనంలో మెరుగైన మౌలిక వసతులు కల్పించి భవనాన్ని వివాహాది శుభాకార్యాలకు అన్ని విధాలుగా ఉపయోగపడేలా నిధుల సేకరణ చేసి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. పట్టణంలోని వివిధ రంగాల్లో ఉన్న పద్మశాలీలు సంఘ భవనం అభివృద్ధి కోసం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సిలువేరు అంజయ్య,నామని కుమారస్వామి,మిర్యాల యాదగిరి,శ్రీరాం వెంకన్న,ముశం వెంకటేశ్వర్లు, ధీకొండలక్ష్మీనారాయణ ,చిన్నంవీరమల్లు, గంజిశివ,కలకొండ సైదులు,ముశం సత్యనారాయణ, కోటేశ్వరరావు, ఉదారి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## 9811 క్వింటాళ్ల ధాన్యం కొనుగోళ్లు

నేరేడుచర్ల మే25,ప్రభాతవార్త :

నేరేడుచర్ల సహకార సంఘం ఆధ్వర్యంలో 9811.60 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు సహకార సంఘం ముఖ్య కార్యనిర్వాహణాధికారి శ్రీనివాస్ తెలిపారు. స్థానిక మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో 85 మంది రైతుల వద్ద 24529 బస్తాల ధాన్యం కొనుగోలు చేసి వీటికి సంబంధించిన బిల్లులను పౌరసరఫరాల శాఖకు పంపగా రైతుల ఖాతాలో జమ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## విద్యుత్ సబ్‌స్టేషన్ లకు నూతన ఫోన్ నెంబర్లు

నేరేడుచర్ల మే 25, ప్రభాతవార్త:

నేరేడుచర్ల ట్రాన్స్ కో ఏఈ, మండలంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ల ఫోన్ నెంబర్లు మారగ నూతన ఫోన్ నెంబర్ల వివరాలను ట్రాన్స్ కో ఇన్ చార్జి ఏఈ పందిరి శ్రీనివాస్ ఆదివారం తెలిపారు, ట్రాన్స్ కో ఏఈ ఫోన్ నెంబర్ 8712472793, దిర్శించర్ల సబ్ స్టేషన్ ఫోన్ నెంబర్ 8712473870, తెలగరామయ్య గూడెం సబ్ స్టేషన్ ఫోన్ నెంబర్ 8712472873, ముకుందాపురం సబ్ స్టేషన్ నెంబర్ 8712472823 నూతన ఫోన్ నెంబర్ వివరాలు వెల్లడించారు.

## భక్తిశ్రద్ధలతో రుద్ర హోమం నిర్వహించిన రాపోలు



రాజాపేట, మే 25 ప్రభాతవార్త

రాజాపేట మండల కేంద్రంలోని మహిమాన్విత సకల దేవతానిలయమైన శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఆదివారం మాస శివరాత్రి పురస్కరించుకొని రుద్ర హోమం కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజా కార్యక్రమాన్ని జరుపగా ఇట్టి పూజను రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు, రెండవ దఫా 18 సంవత్సరాలు నిర్విఘ్నంగా గీత యజ్ఞాన్ని నిర్వహించిన రాపోలు రామచంద్రారెడ్డి అంజన దంపతులు రుద్రోహమ కార్యక్రమాన్ని చేపట్టారు. మొదటగా గణపతి పూజ కార్యక్రమం పూజను ఆరంభించారు. ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు తీర్థప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు నంగునూరు రాజు, సోమయ్య, బీరు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## వీర మరణం పొందిన సైనికుని కుటుంబానికి రూ.1.52 లక్షలు అందజేత

రాజాపేట, మే 25 ప్రభాతవార్త



భారతదేశం కోసం ప్రాణాలు అర్పించిన వీర సైనికుల కుటుంబాలకు దేశం ప్రజలు ఎప్పుడు అండగా ఉంటూ వారి కీర్తిని ఖ్యాతిస్తారని సూపర్ టీచర్స్ తెలంగాణ వాట్సాప్ గ్రూప్ సభ్యులు అన్నారు. ఆదివారం వారు వివరాలు చెబుతూ ప్రభుత్వ ఉపాధ్యాయుల చేత ఏర్పాటు అయిన ఖిఖిసూపర్ టీచర్స్ తెలంగాణ వాట్సాప్ గ్రూప్ వారు సామాజిక స్ఫూర్తి తో ఆపరేషన్ సింధూర్ లో దేశ రక్షణ కోసం అశువులు బాసినఖిఖి అమర జవాన్ మురళి నాయక్ఖిఖి కుటుంబానికి బాసటగా నిలవడానికి గ్రూప్ సభ్యుల నుండి, వారి ఇతర మిత్రుల నుండి సేకరించిన డబ్బును చెక్కుల రూపంలో అందజేసారు. మురళి నాయక్ కుటుంబ సభ్యులతో ఫోన్ లో మాట్లాడి ఆదివారం సాయంత్రం 4 గంటలకు అశోక్ నగర్ లో మేజర్ ఎస్. పి.ఎస్. ఒబెరాయ్ కు 1,52, 119 రూపాయలకు గాను 2 చెక్కులు అందజేసారు. 2,3 రోజుల్లో సత్యసాయి జిల్లాలో ఉన్న మురళి నాయక్ కుటుంబసభ్యులకు చెక్కులను అందజేయనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఖిఖిదేశం కోసం ప్రాణాలు అర్పించే అర్పించిన వారికి ఈ దేశం ఎప్పుడూ అండగా ఉంటుందని చెప్పడమే ముఖ్య ఉదేశ్యన్నారు. ఈ కార్యక్రమంలోసూపర్ టీచర్స్ తెలంగాణ గ్రూప్ అడ్మిన్ వంచ కొండల్ రెడ్డి తో పాటు గ్రూప్ సభ్యులు బచ్చు లక్షీ ్మనారాయణ, ఏకు విజయ్ కుమార్ రెడ్డి, బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి,కంచర కుంటల వీరా రెడ్డి, బసిరెడ్డి అమృతం, బుస్సా రమేష్, విష్ణు బాశెట్టి,మూల తిరుపతి రెడ్డి పాల్గొన్నారు. దేశం కోసం, వీర జవాన్ల కోసం సూపర్ టీచర్స్ తెలంగాణ వాట్సాప్ గ్రూప్ చేస్తున్న కార్యక్రమాల పట్ల మండలం అధ్యక్షులు ఉప్పల రమేష్ ఇతర సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపి అభినందనలు

## రాజపేటలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

రాజాపేట మే 25 ప్రభాతవా ర్త

రాజపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల 2001 2002 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. చెల్మిడి ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో కలిసి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.విద్య నేర్చుకునే సమయంలో తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. విద్య నేర్పిన గురువులను సత్కరించి ఆశీర్వాదం పొందారు మేమంటూ శాలువా పూలమాలతో గురువులను సత్కరించారు. సామూహికంగా భోజన కార్యక్రమాన్ని నిర్వహించి సాయంత్రం వరకు ఉల్లాసంగా గడిపారు

## దైవచింతనతో మానసిక ప్రశాంతత



ఆలేరు మే 25 ప్రభాతవార్త

దైవచింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆలేరు గౌడ సంఘం అధ్యక్షుడు గణగాని శంకర్ అన్నారు. ఆదివారం ఆలేరు పట్టణంలో శ్రీ కనకదుర్గమ్మ దుర్గామాత బ్రహ్మోత్సవాలు వేడుకలు పురస్కరించుకొని, గౌడ సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి 61,116/ రూపాయలు విరాళం అందజేశారు. అనంతరం ఉత్సవ కమిటీ సంఘం సభ్యులను ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొలుపుల హరినాథ్, బేతి రాములు, నీలం వెంకటస్వామి, మొరిగాడి వెంకటేష్ గౌడ్, మొరిగాడి విద్యాసాగర్, గణగాని రాములు గౌడ్, మొరిగాడి మల్లేశం గౌడ్, జనగాం మహేష్ గౌడ్, సీసా మహేశ్వరి, ప్రభాకర్, సీస ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



ఆలేరు మే 25 ప్రభాతవార్త

ఆలేరు మండలం కొల్లూరు గ్రామానికి చెందిన గేదపాక శీను మృతి చెందడంతో ఆదివారం టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి సహకారం తో మృతిని కుటుంబాన్ని పరామర్శించి 5000/ రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్ రెడ్డి, కొల్లూరు మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య, వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ రంగయ్య, గ్యదపాక కిష్టయ్య, అచ్చిని బిక్షపతి,గ్యాదాపాక యాదగిరి, గాజుల కర్ణాకర్, గ్యాదపాక ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దత్తాయపల్లిలో బొడ్రాయి పండుగ



తుర్కపల్లి, మే 25 ప్రభాతవార్త

త్తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో దుర్గమ్మ దేవాలయం, బొడ్రాయి పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ తుంగ బాలు దర్శించుకుని ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లె సంతోష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ తాళ్లపల్లి నాగరాజు ,యువజన విభాగం ప్రధాన కార్యదర్శి సందీప్ శర్మ, గ్రామ శాఖ అధ్యక్షుడు మాధవరం విష్ణు ,మాజీ ఉపసర్పంచ్ గొప్ప సిద్ధారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు గుండ ప్రభాకర్, గ్రామస్తులు ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ ,పాల భరత్ పాల్గొన్నారు



# యాదగిరి గుట్ట వార్త



## అంగరంగ వైభవంగా శ్రీ సర్వ శక్తి స్వరూపిణి మాత కళ్యాణోత్సవం





తుర్కపల్లి, మే 25 ప్రభాతవా ర్త

తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలోని శ్రీ మాత ఆశ్రమంలో శ్రీ సర్వశక్తి స్వరూపిణి మాత ఆలయ 29వ వార్షికోత్సవం పురస్కరించుకొని ఆదివారం శ్రీ సర్వశక్తి స్వరూపిణి మాత, సర్వేశ్వర స్వామి వారి కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణమూర్తులను ఎదుర్కోలు కార్యక్రమాలు నిర్వహించి అనంతరం వేద బ్రాహ్మణులు వేదమంత్రోచరణాలతో కళ్యాణ తంతును కమనీయంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారికి ఒడిబియ్యాన్ని సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు . అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద బ్రాహ్మణులు అప్పల సత్యనారాయణ శర్మ, అప్పల గోపాల శర్మ, అప్పల బావా నంద శర్మ, శ్రీ మాత ధార్మిక సేవా సమితి ధర్మకర్త తొలిచుక్క మాధవి శ్యాం కుమార్ , సింగం వెంకటేశం, కొండ్ర ముత్యాలు, సింగం శ్రీనివాస్, తూటి లచ్చయ్య, శ్రీనివాస్, పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



తుర్కపల్లి, మే 25 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం ఇబ్రహీంపురం గ్రామానికి చెందిన మర్యాల నరేష్ ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబానికి అన్నం కుటుంబ సభ్యులు 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు .ఈ కార్యక్రమంలో అన్నం కిషన్ రెడ్డి, అన్నం మహిపాల్ రెడ్డి, అన్నం ఇంద్రారెడ్డి, దయాకర్ రెడ్డి, బాలిరెడ్డి, అన్నం పుష్పమ్మ ,అన్నం తరుణ్, అన్నం శ్రీనివాస్ రెడ్డి, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, పాల్గొన్నారు

## ఘనంగా పెద్దమ్మతల్లి బోనాలు

చండూరు,24మే,ప్రభాతవార్త:

చండూరు మున్సిపాలిటీలో పెద్దమ్మతల్లి బోనాలను యాదవుల ఆధ్వర్యంలో శనివారం



నిర్వహించారు. యాదవుల కులదైవమైన పెద్దమ్మతల్లికి ప్రతి ఇంటినుండి బోనం తీశారు. ఈ కార్యక్రమంలో దోటి వెంకన్న,గగన్ హాస్పిటల్ బిల్డింగ్ ఓనర్ దోటి యాదగిరి, దోటి మాధవి, దోటి రాములు,దోటి కేతమ్మ,అఖిల్ యాదవ్,అక్షయ్ యాదవ్,అక్షిత యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

### -టూటౌన్ బిజెపి అధ్యక్షుడు వెంకటరమణయాదవ్

*మిర్యాలగూడ, మే 25 ప్రభాతవార్త*



బిజెపి పార్టీ మిర్యాలగూడ పట్టణ టూటౌన్ అధ్యక్షునిగా పెద్దబోయిన వెంకటరమణయాదవ్ నియవి ంతుల య్యారు. ఈ మేరకు పార్టీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన వెంకటర మణయాదవ్‌అదివారం ఇతర కార్యవర్గ సభ్యులను ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా ఐల శ్రీను, నందికొండ హరిప్రసాద్, కనపర్తి రానాప్రసాద్, ధైద నిరంజన్‌రెడ్డి, ప్రధానకార్యదర్శులుగా గుండపల్లి శ్రీకాంత్, భాషపాక శంకర్, కోశాధికారిగా రవికుమార్‌లతో పాటు కార్యవర్గ సభ్యులుగా యాదగిరి, నాగరాజు, మాణిక్‌లాల్, రేణుకలు ఎంపికయ్యారు. కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు విస్తృత ప్రచారం చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

## బాలుడు అదృశ్యం

*మిర్యాలగూడ, మే 25 ప్రభాతవార్త*

బాలుడు అదృశ్యంపై మిర్యాలగూడ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాలప్రకారం.. మిర్యాలగూడ మండలం అన్నారం గ్రామానికి చెందిన వి.జగదీష్(15) అనే బాలుడు ఈనెల 23న మిర్యాలగూడలో జరిగిన బంధువుల పెళ్లికి వచ్చాడు. పెండ్లి అనంతరం సాయంత్రం 5గంటల నుండి బాలుడు అచూకీ కనిపించడం లేదు. బంధుమిత్రులను విచారించిన తల్లి వట్టె బంగారమ్మ పోలీసులకు ఫిర్యాదు చేయగా ఒన్‌టౌన్ ఎస్ఐసైదిరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అచూకీ తెలిసిన వారు సెల్: 8712670 149,90106 63785కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## తాటిచెట్టుపై నుంచి పడి గీత కార్మికుడు మృతి

*చౌటుప్పల్, మే 25 ప్రభాతవార్త*

తాటి చెట్టు కక్కి దిగుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు మోకు జారి గీత కార్మికుడు కింద పడిపోయిన సంఘటనలో ఆదివారం చోటు చేసుకుంది. గీత కార్మికుడైన చెరుకు సత్తయ్య(54) రోజుమాదిరిగానే తంగడపల్లి రెవిన్యూ పరిధిలోని రెడ్డిచెరువులో గల మున్నూరు నారాయణ వ్యవసాయ పొలంలో తాటిచెట్టు ఎక్కేందుకు వెళ్లాడు. చెట్టు ఎక్కి దిగుతున్న క్రమంలో మోకు జారి కింద పడిపోయాడు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురి కాగా కల్లు తాగేందుకు వచ్చిన ఓ వ్యక్తి చూసి సమీపంలో ఉన్న రైతులకు తెలియపర్చాడు. వెంటనే కొండూరు దర్మేందర్ తన కారులో చికిత్స కోసం చౌటుప్పల్ ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువచ్చాడు. ప్రాధమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం హైద్రాబాద్‌లోని పావన్ సాయి ఆస్పత్రికి తరలించారు. డ్యూటీ డాక్టర్ పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతుని కుమారుడు చెరుకు మల్లేశం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నారు.

## విదాయశాఖా మంత్రిని నియమించాలి

*చౌటుప్పల్, మే 25 ప్రభాతవార్త*

రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రి లేక ప్రైవేటు విద్యా సంస్థల్లో ఫీజులను నియంత్రించడం లేదని ఎస్ఎఫ్ః రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు అన్నారు. చౌటుప్పల్‌లో నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా విద్యా, వైజ్ఞానిక రాజకీయ శిక్షణా తరగతుల్లో ఆదివారం ఆయన పాల్గొని ప్రసంగించారు. దినదినాభివృద్ధి చెందుతున్న చౌటుప్పల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఉన్నత విద్య అందని ద్రాక్షాగా మారిందన్నారు. ఈ సందర్భంగా కల్లూరి మల్లేశం ఎస్ఎఫ్ఐ నిర్మాణం, విశిష్టత అన్న అంశాలపై ఉద్యమ క్లాసులు నిర్వహించారు. రాష్ట్రంలో 16 నెలలు గడుస్తున్నా నేటికీ విద్యాశాఖా మంత్రి లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. పెండిగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి మేడబోయిన మమత, మాజీ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి మల్లేశం, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చింతల శివ, లావుద్య రాజు, మండల కార్యదర్శి తిగుళ్ల శ్రీనివాస్, వేముల నాగరాజు, కాసుల నరేష్, ఈర్ల రాహుల్, నరేందర్, భవానీ శంకర్, నేహాల్, గాయత్రి, భరత్, శ్రీమాన్, సిద్ధు, వరుణ్, కిషోర్ తదితరులున్నారు.




## సాయి విద్యామందిర్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*చౌటుప్పల్, మే 25 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని సాయి విద్యా మందిర్‌కు చెందిన 2004-05 పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా 20 తర్వాత తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మూర్తి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, విద్యార్థినీ, విద్యార్థులు సుచరిత, మధువిన్, స్పందన, రేణుక, గీతారాణి, సుభాష్, శ్రీకాంత్, నరేందర్‌రెడ్డి, వినోద్‌రెడ్డి, శ్రీనివాస్, గౌస్, కరుణాకర్, వెంకటేశం తదితరులున్నారు.

## నూతన వధు వరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

*సంస్థాన్‌నారాయణపురం, మే 25 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండలం లచ్చమ్మగూడెంకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పగిళ్ల శేఖర్ సోదరి కల్యాణి-శేఖర్ నిశ్చితార్థం ఆదివారం కొయ్యలగూడెం వద్ద గల రిక్కల సత్తిరెడ్డి గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కలి అయిలయ్య యాదవ్, ముగ్దంగుల నర్సింహ, ఉప్పల లింగస్వామిలు హాజరై నూనత వధు వరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో పగిళ్ల శేఖర్, పగిళ్ల శ్రీనివాస్, జక్కలి విక్రం, పగిళ్ల రవీందర్, బండారు వెంకటేశం తదితరులున్నారు.

## ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలి

*సూర్యాపేట టౌన్, మే 25 ప్రభాతవార్త:*



ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలని అర్థ గణాంక శాఖ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ రోడ్ లో ఎం జెడ్ బ్యాంకెట్ మినీ ఫంక్షన్ హాల్లో ఆదివారం అర్థగణాంక శాఖ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సాధక బాధకాలు అన్నింటిని సర్దుకుపోతూ అర్థగణాంక శాఖలో గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. అర్థ గణాంక శాఖలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో విధులు నిర్వర్తించిన వారు, ప్రస్తుతం నిర్వహిస్తున్నవారు ఒకే వేదిక దగ్గర కలుసుకోవడం సంతోషదాయకమ అన్నారు. కార్యక్రమంలో అర్థగణాక శాఖ రాష్ట్ర సెక్రటరీ పంతుల హరికృష్ణ, అర్థగనాక శాఖ మాజీ సంచాలకులు దయానంద్, వివిధ జిల్లాల సిపిఓ లు ఎల్, కిషన్, గూడా వెంకటేశ్వర్లు, జీవరత్నం, సురభి వెంకటేశ్వర్లు, వేణుమాధవ్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు జాన్ మియా, కార్యదర్శి దున్న శ్యామ్, టెసా జిల్లా అధ్యక్షులు సి, హెచ్ అశోక్ బాబు, యాదాద్రి నల్లగొండ జిల్లాల అధ్యక్షులు, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు, వివిధ హోదాల్లో పనిచేసిన అర్థగణాంక శాఖ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

# సూర్యాపేట వార్త



## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



సూర్యాపేట మండలంలోని యండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1995 96 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం జిల్లా కేంద్రంలోని త్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. మూడు దశాబ్దల తర్వాత కలుసుకున్న నాటి విద్యార్థులంతా ఒకచోట చేరి వారి జ్ఞాపకాలను పంచుకున్నారు. నేటి తమ స్థితిగతులను ఒకరినొకరు అడిగి తెలుసుకుని ఆనందంగా గడిపారు. ఎన్నో సంవత్సరాల తర్వాత తామందరం ఒకచోట కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం తమకు విద్యాబుద్దులు నేర్పి నేడు సమాజంలో ఉన్నతంగా ఎదిగేలా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాటి ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుండే క్రమశిక్షణ, మానవత విలువలు, పెద్దల యందు గౌరవం వంటి విషయాలను నేర్పాలని అన్నారు. విద్యార్థులంతా వివిధ రంగాలలో ఉన్నత స్థితిలో ఉండటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, సురేందర్, వెంకటేశ్వర్లు, సులోచన, విద్యార్థులు వి.వెంకటేశ్వర్లు, సంగు ఎల్లయ్య, నవీన్ రెడ్డి, సతీష్ రెడ్డి, సిహెచ్. కృష్ణ, పోరెండ్ల పద్మ, గౌసియా, కళ్యాణి, సంగూ సంత్యదితరులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

*భువనగిరి, మే 25 ప్రభాతవార్త:*

కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని ప్రభుత్వ విప్ ,ఆలేరు బీర్ల ఐలయ్య దర్శించుకున్నారు. ఆదివారం ఆయన పెళ్లిరోజు కావడంతో కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శనం చేసుకొని మొక్కులు చెల్లించుకున్నారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని ,పండించిన పంటలు సకాలంలో చేతికి రావాలని స్వామివారిని కోరుకోవడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టే ప్రతి సంక్షేమ పథకానికి మరింత బలం చేకూరేలా స్వామివారి దీవెనలు ఉండాలని , ఆలేరు నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని శ్రీవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*తరిగొప్పుల, మే 25 ప్రభాతవార్త:*

తరిగొప్పులమండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల 2000-01 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు 25




సంవత్సరాల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం జరుపుకున్నారు. అప్పటి పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ సంతోషంగా గడిపారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఉపాధ్యాయులు కమలాకర్, సుధాకర్, వెంకటరెడ్డి, శ్రీనివాస్, సుధాకర్ రావు, సుధాకర్, వెంకయ్య, రాజు కుమార్, జయమ్మ, వేణు గోపాల్, రాజ కొమురయ్య, ఆంజనేయ చారిలకు విద్యార్థులు పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించి వారి విద్యా సంవత్సర జ్ఞాపికలను అందించారు. అనంతరం పాఠశాలకు పద్దెనమిది వేల విలువ గల బీరువా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్, స్కూల్ ఛైర్మన్ దామర కరుణ, పూర్వ విద్యార్థి మిత్రులు పాల్గొనారు.

## నిరుపేదలకు అండగా కాంగ్రెస్

*నర్మెట, మే 25 ప్రభాతవార్త:*

నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ అన్నారు. నర్మెట మండలంలోని దొంగలతండా గండిరామారం గిరిజన సామాజిక వర్గ నిరుపేద కుటుంబానికి



చెందిన కుర్ర బాలికి వెన్నెముక సమస్య వ్యాధితో బాధపడుతుండగా ఈ విషయాన్ని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగపూర్ కిరణ్ కుమార్ దృష్టికి రాగా వెంటనే బీసీ సంక్షేమ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలుపగా స్పందించి వెంటనే 2.50లక్షల ఎల్ఓసి మంజూరు చేయించారు. అట్టి ఎల్ఓసిని ఆదివారం కిరణ్ కుమార్ బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు పొన్నం ప్రభాకర్, నాగపురి కిరణ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెవుల పరుశరాములు రాజకుమార్, మల్లేష్, మధు గుప్త, అంజయ్య, గొట్టే రాజశేఖర్, రామకృష్ణ, భోజ్జా నాయక్, గోపగోని నరేష్, బండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ కులస్తుల సంఘం అధ్యక్షుడి ఏకగ్రీవ ఎన్నిక

*బచ్చన్నపేట, మే 25 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండల కేంద్రంలో మాదిగ కులస్తుల అధ్యక్షుడి ఎన్నికను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, కుల పెద్ద మనిషిగా కర్రే శ్రావణ్ కుమార్ ను ఏకగ్రీవ ఏనుకుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గంధ మల్ల జంపయ్య, గంధ మల్ల నరేందర్, అల్వాల నర్సింగరావు, అల్వాల్ రాజు, అల్వాల రాజేష్, భావన్లపల్లియాదగిరి, బావుండ్లపల్లి పెంటయ్య, పైసా బిక్షపతి, పైసా రాజశేఖర్, రాగి చెట్టి అబ్బాయిలు, రాగిశెట్టి సాయిబాబు, కర్రే లక్ష్మీనారాయణ, గంధమల్ల కిష్టయ్య, టేకులపల్లి సంపత్, బావున్నా పెల్లి పరుశురాములు, అల్వాల దయాకర్, గుడ్ల మల్లేష్, పైసా సిద్దులు, భావన్లపల్లి బాలరాజు, అల్వాల ఇస్తారి, అల్వాల గాలయ, కర్రె రామచంద్రం, కర్రే వెంకటయ్య, రాగి చెట్టు లక్ష్మణ్, కర్రె శ్రీను, కర్రీ యాదగిరి, భావన్లపల్లి ప్రశాంత్, గంధ మల్ల చంద్రం, రాగి చెట్టు కిషన్, మేడి సిద్ధులు, పైసా ప్రసాద్, అల్వాల పరుశరాములు, ఉప్పలయ్య, నరేష్, బాబులు, త రుణ్, తదితరులు పాల్గొన్నారు.



## పిఎస్ హెచ్ఎంల సంఘం అధ్యక్షునిగా దూడల రమేష్

*నర్మెట, మే 25 ప్రభాతవార్త :*

నర్మెట మండల పరిధిలోని పిఎస్ హెచ్ఎంల సంఘం అధ్యక్షునిగా దూడల రమేష్, ప్రధాన కార్యదర్శిగా బండారు యాకయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం మండల కేంద్రంలో సంఘం సమావేశం నిర్వపించారు. ఈ సమావేశంలో విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలపై చర్చించి నట్లు తెలిపారు. అనంతరం మండలశాఖ ఎన్నికలు నిర్వహించారు. గౌరవ అధ్యక్షులుగా పాతూరి ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా లక్ష్మి, కార్యదర్శిగా పి.యాదగిరి ఎన్నికయ్యారు. అనంతరం నూతన అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న ఐదు డిఏలను చెల్లించాలని, పిఆర్సి నివేదిక అమలు చేయాలని, రిటైర్డ్ ఉపాధ్యాయులకు సంబంధించిన గ్రాట్యుటి ఇతర అమోంట్ చెల్లించాలని, పి.ఎస్ హెచ్ఎంల పోస్టులు ఏర్పాటు చేసి పాఠశాలలో పిఎస్ హెచ్ఎంలను ఉంచాలని, 47వ ఆర్థికేతర సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తీర్మానం చేశారు.



## ఆర్ట్స్ కళాశాల ఉపాధి శిక్షణ అధికారిగా జితేందర్!

*ఎడ్యుకేషన్ కేయూ, మే 25 ప్రభాతవార్త :*

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లో ఉపాధి, శిక్షణ కేంద్రం( ప్లేస్మెంట్ సెల్) అధికారిగా డాక్టర్ లాదెళ్ల జితేందర్ ను నియమిస్తూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్



ఆచార్య సుంకరి జ్యోతి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జ్యోతి మాట్లాడుతూ కళాశాలలో నిర్వహిస్తున్న ఉపాధి కల్పన, శిక్షణ కేంద్రం ద్వారా వివిధ పోటీ పరీక్షలకు శిక్షణ ఇప్పించడం, వివిధ కంపెనీలలో ఉద్యోగ కల్పన చేపట్టుటకు ఈ కేంద్రం ఎంతగానో దోహదపడుతుందని కళాశాల విద్యార్థులు వివిధ కంపెనీలలో జరుగు ఇంటర్వ్యూలకు వెళ్లే ముందు శిక్షణ ఇప్పించడం ప్రధాన ఉద్దేశంతో కేంద్రం ఏర్పాటు చేశామని ప్రిన్సిపల్ జ్యోతి తెలిపారు. ఉపాధి కల్పన అధికారిగా నియమించబడిన జితేందర్ ను కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, అధ్యాపకులు, విద్యార్థులు సిబ్బంది అభినందించారు.

## ప్రశాంతంగా యూపీఎస్సి సివిల్ సర్వీస్ ప్రిలిమ్స్ పరీక్ష

*ప్రభాత వార్త సుబేదారి:*

హనుమకొండ జిల్లా లోని వివిధ పరీక్షా కేంద్రాలలో నిర్వహించిన యూపీఎస్సి సివిల్ సర్వీస్ ప్రిలిమ్స్ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగింది. 4141మంది అభ్యర్థులు పది పరీక్షా కేంద్రాలను కేటాయించగా ఉదయం 9:30 నుండి 11:30 గంటల వరకూ జరిగిన మొదటి సెషన్ పరీక్షకు 2435 మంది అభ్యర్థుల హాజరై పరీక్ష రాశారు. 1706మంది



అభ్యర్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం 2:30 నుండి 4:30 గంటల వరకు జరిగిన రెండో సెషన్ పరీక్షకు 2422 మంది పరీక్ష రాశారు. 1719మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షలు నిర్వహిస్తున్న పలు పరీక్షా కేంద్రాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సందర్శించారు. వడ్డేపల్లి లోని పింగళి ప్రభుత్వ మహిళా కళాశాల, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్ష తీరును పరిశీలించారు. పరీక్షా కేంద్రాలలోని ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షల నిర్వహణకు తీసుకున్న చర్యల గురించి ఆయా పరీక్షా కేంద్రాలకు సంబంధించిన అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.




## విద్యుత్ వైర్లు తగిలి పాడి గేదె మృతి

### -జీవనోపాధి కోల్పోయిన నిరుపేద కుటుంబం

*పర్వతగిరి, మే 25, ప్రభాతవార్త*

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ఒక నిరుపేద కుటుంబం జీవనోపాధి కోల్పోయింది.మండలంలోని అన్నారం షరీఫ్ గ్రామానికి చెందిన ఇదిగాని యాకలక్ష్మి పాలు అమ్మకం,వ్యవసాయ కూలీగా జీవనోపాధి పొందుతుంది,ఎప్పటిలాగనే తన పాడి గేదెను మేత కోసం పొలాల్లో మేపుతున్న క్రమంలో కూలిపోయిన విద్యుత్ స్థంభం తీగలకు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది.ఇదే ప్రాంతంలో గత సంవత్సరం కూడా పాడి



గేదె మృతి చెందిన కూడా విద్యుత్ సిబ్బంది మేలుకోనకపోవడం వల్ల మరో మూగ జీవి మృత్యువాత పడింది.జీవనాధారం కోల్పోయిన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నారు.

## రెండు కార్లు ఢీ... ఒకరు మృతి...

*కాటారం, మే 25, ప్రభాతవార్త*

363 సీ జాతీయ రహదారిపై కాటారం శివారులో రెండు కార్లు ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..రంగారెడ్డి కోర్టులో న్యాయవాదిగా విధులు నిర్వహిస్తున్న దుర్గోజీ కుటుంబ సభ్యులు 9 మందితో కలిసి టవేరా కారులో కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు వెళ్తున్నారు. సూర్యాపేట జిల్లా నెరేడుచర్లకు చెందిన రేషన్ డీలర్ లక్షి ్మ నరసింహారావు కుటుంబం 5గురు కుటుంబ సభ్యులతో కలిసి కారులో కాళేశ్వరం పుష్కరాలకు వెళ్లి తిరుగుపయణమయ్యారు. ఈ క్రమంలో కాటారం మహాదేవపూర్ మార్గమధ్యంలో కాటారం శివారులో ఎదురెదురుగా రెండు కార్లు ఢీకొన్నాయి. కారు రహదారి పక్కకు దూసుకెళ్లింది. ప్రమాద ధాటికి రెండు కార్ల ముందు భాగం దెబ్బతిన్నాయి. కారులో చిక్కుకుపోయిన వారిని స్థానికులు బయటకు తీశారు. క్షతగాత్రులను అంబులెన్స్ లో భూపాలపల్లి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని జేసీబీ సహాయంతో వాహనాలను పక్కకు జరిపి ట్రాఫిక్ క్రమబద్ధీకరించారు. భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా న్యాయవాది కుటుంబానికి చెందిన లలిత అనే మహిళ ఆసుపత్రికి తరలించగా మృతి చెందింది. తీవ్రగాయాలైన వారికి చికిత్స అందిస్తున్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం కామన్ విద్య విధానాన్ని చేపట్టి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల పై దృష్టి సారించాలి.....

## ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు

ప్రభాత వార్త ఎల్కతుర్తి...

మండల కేంద్రంలో విలెకర్ల సమావేశంలో దళిత నాయకులు బ్బొంకురి.రాజు మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనపై ఈ విద్యా సంవత్సరం ప్రారంభం కంటే ముందుగా వాటిపై దృష్టి సారించాలని ధర్మ సమాజ్ పార్టీ నాయకుడు బొంకూరి రాజు అన్నారు మన రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతములో ప్రభుత్వ పాఠశాలలు శిథిలా వ్యవస్థలో ఉన్నాయని వర్షాకాలం వస్తే పై కప్పునుండ్డి వర్షం నీరు రావడం పత్రకల్లో టీవీ చానల్లో రావడం గమనిస్తూనే ఉన్నాం వాటితో పాటు తరగతి గదుల్లోకి నీళ్ళు రావడం పురాతనమైన ప్యా న్లు బ్లాక్ బోర్డు విరిగిన తలుపులు విరిగి పోయి ప్రభుత్వ పాఠశాలల్లో .కళాశాలల్లో ఇలాంటి ఉండడం గమనార్హం పెద విద్యార్దులు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేక పెద విద్యార్థులు చదవలేక కార్పో రేటు కళాశాలల్లో డబ్బులు కట్టలేక మధ్యలోనే ఆపేసి



నిరుద్యోగులుగా మిగిలి పోతున్నారని బ్బోంకురి రాజు మీడియా ద్వార వివరించారు విద్యార్థుల సంఖ్య పెంచడం కోసం ప్రభుత్వం తక్షణమే పాఠశాలను కళాశాలల భవనాలను పునరుద్ధరణ చేసి మౌలిక వసతుల కల్పనలో దృష్టి సారించాలని రాజు మీడియాధ్వార ప్రభుత్వానికి వివరించారు. టీస్ డబ్లు ఆర్ ఎస్ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ సొసైటీ. (టీస్ డబ్లు ఆర్ ఎస్) లో ఉండే విద్యార్థులు జూన్ మాసంలో నూతన విద్యావిధానం మొదలవుతున్న క్రమములో విద్యుత్ సప్లే కిటికీలు డొర్లు వాష్ రూమ్స్ మొదలైనవి ముందు జాగ్రత్తగా ఆయా పాఠశాల ఉపాధ్యాయులు ప్రిన్స్ పాల్ లు ముందుగా పెండింగ్ పనులపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా అన్నారు......

# కాజీపేట ఏసీపీ  పింగిలి ప్రశాంత్ రెడ్డి నీ మర్యాపూర్వకంగా కలిసిన టీ ఆర్ ఆర్ ఎస్ నేతలు.....




ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండలంలోని తెలంగాణ రైతు రక్షణ సమితినాయకులు ఆదివారం రోజున కాజీపేట ఎ సి పి పింగిలి ప్రశాంత్ రెడ్డి ని ఆదివారం టీఆర్ఆర్ఎస్(తెలంగాణ రైతు రక్షణ సమితి) జిల్లా నాయకులు హింగే భాస్కర్ ఆధ్వర్యములో తన ఆఫీసులో మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందించి .. శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశాంత్ రెడ్డి మంచి విజ్ఞానవంతుడు ధైర్య శీలీ.సౌమ్యుడు అని కొనియాడారు ఈ కార్యక్రమంలో రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు చౌల రామారావు కమలాపూర్ మండల అధ్యక్షులు నూనె రమేష్ నాయకులు సుకినె సుధాకర్ రావు, అంబీరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఫాస్ట్ ఫుడ్ తో పరేషాన్

( పరకాల ప్రభాత వార్త)

పరకాల పట్టణంలో పలు హోటళ్లలో కుళ్లిన మాంసం.. చెడి పోయిన కోడి గుడ్లు.. పాడైన కూరగాయలతో వంటకం.. ఇది పట్టణంలోని కొన్ని హోటళ్లలో పనితీరు.. ఆకలితో హోటళ్లలో భోజనం చేసేందుకు వెళ్లిన వారు.. పాడైన ఆహారాన్ని తింటూ రోగాల పాలవుతున్నారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో పల్లెలు, పట్టణాల్లో సీజనల్ వ్యాధుల భయం కనిపిస్తోంది. ఈ సమయంలో కల్తీ ఆహారం తీసుకున్నా.. నాణ్యతా ప్రామాణాలు పాటించని చిరుతిండ్లు తిన్నా రోగాల భారిన పడక తప్పదు. నాసిరకం, కల్తీ పదార్థాలు, సరుకులతో వంటలు చేస్తున్నారు. దీంతో అనేక మంది ప్రజలు అనారోగ్య పాలై ఆసుపత్రుల పాలవుతున్నారు. ఇంత జరుగుతున్న పట్టించుకోవాల్సిన ఫుడ్ ఇన్స్పెక్టర్ లాంటి అధికారులు పత్తకు లేకుండా పోయారు. దీంతో హోటళ్ల యజమానులు ఆడిందే ఆట పాడిందే పాటగా తయారైందని ప్రజలు ఆరోపిస్తున్నారు.అయితే ఫుడ్ ఆఫీసర్ల విభాగం, ఆరోగ్య విభాగం అధికారులు కొంత మంది మామూళ్ల మత్తు వీడటం లేదు. హోటళ్ల తీరుపై ఫిర్యాధులు అందుకున్నా తనిఖీలు మాత్రం చేయడం లేదు. దీంతో పరిస్థితి అదుపుతప్పిందని అనేక మంది ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కొన్ని సంస్థలను యాప్ ల ఆధారంగా ఇళ్లకు ఆహారాన్ని చేరవేయడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి. హోటళ్లు, దాబాలు ప్రమాణాలకు అణుగుణంగా ఆహారాన్ని వండి విక్రహిస్తున్నాయి. కానీ అనేక మంది కనీస ప్రామాణాలు పాటించడం లేదు. చాలా మంది యాజమానులు ఒక్కసారే మటన్, చికెన్ పట్టుకు వచ్చి ఫ్రిజ్ లో పెడుతున్నారు. దానిని పది రోజులకు పైగానే ఉంచడం.. ఫ్రిజ్ లు కూడ సరింగా పనిచేయక పోవడంతో చికెన్, మటన్ కు బూజు వచ్చి కుళ్లి పోతోంది. వచ్చిన బూజును తొలగించి పాడైన మాంసాన్ని మసాలతో వేడివేడిగా వండి విక్రహిస్తున్నారు. ఇంకొందరు తక్కువ ధరకు వస్తున్నాయన్న ఉద్దేశంతో కుళ్లిన కోడి గుడ్లను తెచ్చి వండి హోటల్ కు వచ్చిన వారికి సరఫరా చేస్తున్నారు. ఇలాంటి హోటళ్లపై చర్యలు తీసుకోవాలని వినియోగదారులు పేర్కొంటున్నారు.తినే ముక్క భద్రమేనా...మనం తింటున్న మాంసం ఎంత భద్రం. ఇది హోటళ్లో భోజనం చేస్తున్న వాళ్ళ సవా లక్ష ప్రజల ప్రశ్న. హోటళ్లలో బోజనం చేసే భోజన ప్రియులు ఆందోళన చెందుతున్నారు. దళారులు కక్కుర్తి పడి రోగాలు వచ్చిన జీవాలను తెచ్చినా.. కల్తీ మాంసం అమ్ముతున్నారు. అమ్మినా ఇక్కడ పర్యవేక్షి ంచాల్సిన వ్యవస్థ సక్రమంగా పనిచేయక పోవడంతో ఇక్కడి ప్రజలను ఆందోళనకు చెందుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఇలాంటి హోటళ్లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అంతే కాకుండా ప్రజల విలువైన ప్రాణాలు కాపాడేందుకు ఇలాంటి హోటళ్లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.అడుగు పెడితే ఒట్టు... ఆహార తనిఖీ అధికారులు ఫుడ్ ఇన్స్పెక్టర్లు అటువైపు కన్నెత్తి చూడడం లేదన్న విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. అయితే ఇప్పటి వరకు ఎందరో వినియోగదారులు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినా అధికారలు పట్టించుకున్న పాపాన పోవడంలేదని పలువురు ఆరోణలు చేస్తున్నారు. అయితే కొన్ని హోటళ్ళ యజమానులు నెల వారి మామూళ్లను ఇస్తున్నారన్న ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి.

# కేటీఆర్ వి అహంకారపూరిత వ్యాఖ్యలు

**అధికారం లేదనే అక్కసుతోనే..!!**

**నోటికొచ్చినట్టు మాట్లాడితే ఊరుకోం..!!**

**బీఆర్ఎస్ చేసిన విధ్వాంసాన్ని..**

**గాడిలో పెడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..!!**

## ఎన్ ఎస్ యు ఐ జాతీయ కోఆర్డినేటర్ మార్క అభినయ్ గౌడ్

పరకాల మే 25 (ప్రభాత వార్త)

బీఆర్ఎస్ పార్టీలో లుకలుకలు మొదలయ్యాయని, తాజాగా ఎమ్మెల్సీ కవిత లేఖతోనే బండారం మొత్తం బయటపడిందని, కవిత లేఖ బహిరంగం కావడం జీర్ణించుకోలేక కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అహంకార పూరిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని, ఖబద్ధార్ కేటీఆర్ అంటూ... నీ భాషను మార్చుకోకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఎన్ ఎస్ యు ఐ జాతీయ కోఆర్డినేటర్ మార్క అభినయ్ గౌడ్ ఒక ప్రెస్ మీట్ లో



హెచ్చరించారు.బీఆర్ఎస్ 10 సంవత్సరాల ఫామ్ హౌస్ పాలనను ప్రజలు తిరస్కరించి కాంగ్రెస్ ప్రజాపాలనకు అధికారాన్ని కట్టబెట్టారని, నష్టాన్నీపూడ్చుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణను గాడిలో పెట్టడం ఇష్టంలేక కేటీఆర్ నోటి దురుసు మాటలు చేయడం తగదన్నారు. కవిత చేసిన వ్యాఖ్యలను పక్కన పెట్టేందుకే కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీపై అసంబద్ధ మాటలు మాట్లాడు తున్నాడని, మీ పార్టీని చక్కబెట్టలేక ఇతరులపై బురదచల్లడం మాను కోవాలని పేర్కొన్నారు. కేటీఆర్ కు దమ్ముంటే కవిత చేసిన ఆరోపణలపై స్పందించాలని సూచించారు. కాంగ్రెస్ ఇచ్చిన ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ ముందుకు సాగుతున్నారని తెలిపారు.

# తిరంగా.. దేశభక్తి ఉప్పొంగంగా..

**పరకాల లో ర్యాలీ విజయవంతం!!**

**కదం తొక్కిన నేతలు, సంఘాలు, యువకులు**

పరకాల మే 25 (ప్రభాత వార్త)

పాకిస్తాన్ పై భారత సైనిక దళాలు ఆపరేషన్ సిందూరు ద్వారా సాధించిన నేపథ్యంలో పరకాల లో నిర్వహించిన తిరంగా యాత్రలో అడుగడుగునా దేశభక్తి ఉప్పొంగింది. అదివారం తిరంగా అభియాన్ కమిటి, పలు సంఘాలు, పలు పార్టీల ఆధ్వర్యంలో తిరంగా యాత్ర ర్యాలీ విజయవంతం అయ్యింది. పట్టణంలోని పోచమ్మ దేవాలయం నుంచి ర్యాలీ ప్రారంభమయ్యింది. ఈ ర్యాలీలో జాతీయ జెండాను ప్రదర్శిస్తూ ఆయా పార్టీల నేతలు నాయకులు, యువకులు కదం తొక్కారు. మనం సైతం దేశం కోసం అంటూ నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. పట్టణంలో ర్యాలీ దేశభక్తి ఉప్పొంగేలా సాగింది. అనంతరం పట్టణంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద జాతీయ జెండాను ప్రదర్శిస్తూ మానవ హారం చేపట్టారు. ర్యాలీలో వందే మాతరం, జాతీయ గీతాలను ఆలాపించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ విజయవంతంపై హర్షం వ్యక్తం చేశారు. పాకిస్తాన్ తో పోరాడిన భారత సైనికులకు మద్దతు తెలిపారు. భారత సైనిక దళాలకు మనోధైర్యం నింపడం మనందరి బాధ్యత అని అన్నారు. ఆపరేషన్ సిందూర్ తో మన సైనికులు తమ శక్తి ఏపాటితోరుచిచూపించారని, మరోసారి భారత దేశంపై ఎవరైనా కన్నెత్తి చూడాలంటే భయపడాల్సిన విధంగా దేశ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో నారి శక్తి మనులు వంగర సుమలత, జగతి, దార్న మీనాక్షి , పల్నాటి చలిశ్మప్రీతి ,పల్నాటి హిమాలయ,సంగీత, గండ్ర శ్రీనివాస్,పల్నాటి సతీష్,రమేష్, నాగరాజు, రఘు,డాక్టర్ కాళిప్రసాద్,డాక్టర్ రాజేశ్వరప్రసాద్,డాక్టర్ సంతోష్, డాక్టర్ రజినీకాంత్, జంగేటిసారంగపాణి,సతీష్,శ్రీకాంత్,రమేష్,వీరస్వామి, జయంత్ లాల్, సునీల్,గోపినాధ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా గ్రామ పరిపాలన అధికారుల పరీక్ష

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూభారతి చట్టం అమలులో భాగంగా అధికార వికేంద్రికరణ ధ్యేయంగా, ప్రతి గ్రామానికి భూ సమస్యలను పరిష్కరించుట కొరకు ఒక రెవిన్యూ అధికారిని నియమించేందుకు నిర్వహించిన పరీక్ష ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిసిందని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తెలిపారు. ఆదివారం ప్రభుత్వ పాలిటెక్నిక్ బాలికల కాలేజ్ లో జరిగిన గ్రామ పరిపాలన అధికారి పరీక్ష కేంద్రంను జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పరిపాలన అధికారి పరీక్షకి 194 మందికిగాను 182 హాజరు అయినరాని 12 మంది గైర్హాజరు



అయినారారని తెలిపారు. ఈ కార్యక్రమం లో చివ్వేంల తహసీల్దార్ కృష్ణయ్య, కాలేజీ ప్రిన్సిపాల్ సుజాత అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల అందచేత

మాడుగులపల్లి, మే 25ప్రభాత వార్త



మాడుగులపల్లి గ్రామానికి చెందిన,కోడూరు వాణిశ్రీ, కునుకుంట్ల మోనిక ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించుకోగా పేదల పెన్నిధి, బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి, తెలంగాణ రాష్ట్ర సాధనకై మంత్రి పదవిని సహితం త్యాగం చేసిన, తెలంగాణ ముద్దు బిడ్డ, తెలంగాణ రోడ్లు భవనాల, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సహకారం తో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద, కోడూరు వాణిశ్రీ కి 20,000,లు కునుకుంట్ల మోనిక కు 52,500 రూపాయల చెక్కులను మాడుగులపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాడుగుల గురవయ్య, కోడూరు వెంకటయ్య ల చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. వారి వెంట గ్రామ శాఖ అధ్యక్షుడుఎరుకల వెంకన్న,నరేష్,కుమార్, జానయ్యా, సోమయ్య, కొటేష్ లు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని లౌకిక వాద ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకం

.సూర్యాపేట టౌన్, మే 25, ప్రభాతవార్త:



భారత రాజ్యాంగాన్ని లౌకిక వాద ప్రజాస్వామాన్ని కాపాడుకుందాం అని అందించిన హక్కులు స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం అందరికీ అందని ద్రాక్షగా పాలకులు చేస్తున్నారని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ ధర్మ బిక్షం భవనంలో సూర్యాపేట పట్టణ కమిటీ నాలుగో మహాసభ బొమ్మగాని శ్రీనివాస్, చామల అశోక్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు పార్టీ జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలు, దళితులు, బహుజనులు నేటికి రాజ్యంగా హక్కులు అందటం లేదని ఆవేదన వెలవచ్చారు. స్వేచ్ఛగా భావాలను వెలిబుచ్చితే అర్బన్ నక్సలైట్లు, దేశ ద్రోహి అంటున్నారని, ప్రభుత్వం దేశ ప్రజలతో ఆర్థిక వ్యత్యాసాలు పెరిగిపోయి తీవ్ర అలజడులు, పోరాటాలు నెలకొంటున్నయని అన్నారు. పహాల్గం ఉగ్రవాద దాడిలో మృతి చెందిన అమాయక పౌరులు ఉసురు తీసిన పాకిస్తాన్ ఉగ్రవాదులను ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రవాదాన్ని మట్టి పెట్టడాన్ని సిపిఐ హర్షిస్తుందని కానీ భారత్ అంతరంగా విషయాలలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ జోకం చేసుకోవడానికి తీవ్రంగా నిరసిస్తున్నామన్నారు. జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూజూన్ 8వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలో పార్టీ జిల్లా మహాసభలో నిర్వహిస్తున్నామని ఆగస్టు 19 నుండి 22వ తేదీ వరకు మేడ్చల్ జిల్లాలో కుత్బుల్లాపూర్ లో పార్టీ రాష్ట్ర మహాసభలు అలాగే పంజాబ్ రాజధాని చండీగర్లో జాతీయ మహాసభలు జరుగుతాయి అని తెలిపారు. రాష్ట్ర సమితి సభ్యులు కేవిఎల్ (రీజులి)మాట్లాడుతూబిజెపి ప్రభుత్వం మావోయిస్టు నేతలను ఎన్కౌంటర్ల పేరుతో చంపుతూ పైశాచిక ఆనందాన్ని పొందుతూ ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తుందని ఆరోపించారు. మావోయిస్టు పార్టీ ప్రభుత్వంతో శాంతి చర్చలు జరుపుతామని ఆయుధాలను పక్కనపెట్టి కాల్పుల విరమణ ప్రకటించిన తర్వాత నక్సలైట్ల ఏరివేత కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టడం హేయమైన చర్య ఇప్పటికైనా ఆపరేషన్ కగార్ నిలిపివేసి శాంతి చర్చలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం పట్టణ నూతన కమిటీని ప్రకటించారు 22 మంది కౌన్సిల్ సభ్యులు, 14 మంది కార్యవర్గ సభ్యుల్ని ప్రకటించారు రెండోసారి పట్టణ కార్యదర్శిగా బూర వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర సమితి సభ్యులు అనంతుల మల్లేశ్వరి, రాష్ట్ర నాయకులు బొమ్మగాని నాగభూషణం, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, పట్టణ కార్యవర్గ సభ్యులు దంతాల రాంబాబు, దొరపల్లి శంకర్, చివేముల మండల కార్యదర్శి ఖమ్మం పాటి రాము, గూగులోతు రాజారాం, రేగటి లింగయ్య, ఖమ్మం పాటి అంతయ్య, నిమ్మల ప్రభాకర్, పెంద్ర కృష్ణ, దీకొండ శీను, బూర సైదులు ఎండి పాషా, ఎడెల్లి శ్రీకాంత్, వ్డి సైదులు, దంతాల పద్మ రేఖ, దేశ గాని హేమలత, తాళ్ల సైదులు, వాడపల్లి వెంకన్న, వాడపల్లి గోపి, పెన్డ్రా నవీన్, నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల మెస్ చార్జీలు విడుదల చేయాలి

నల్గొండ . ప్రభాతవార్త .మే 25.




భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శీనీ। రాష్ట్ర ఉపాధ్యక్షులు. దామెర కిరణ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి .మమత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన సంక్షేమ హాస్టల్ కు గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థుల కు గత డిసెంబర్ నుంచి ఏప్రిల్ వరకుగత 5నెలలుగా మెస్ కాస్మొటిక్ చార్జీలు విడుదల చేయకపోవడం దుర్మార్గం అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన సంక్షేమ హాస్టల్, గిరిజన ఆశ్రమ పాఠశాల లో విద్యార్థులకు వందశాతం ఫలితాలు వచ్చాయని ప్రశంసలు గుప్పించిన మంత్రి సితక్కకు , గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ శరత్గారి వసతి గృహలవిద్యార్థుల బకాయిలో వున్నా మెస్ కాస్మొటిక్ చార్జీలు విడుదల చేయడానికి చేతులు రావడం లేదా అని ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గిరిజన సంక్షేమ హాస్టల్, గిరిజన ఆశ్రమ పాఠశాల ల విద్యార్థుల మెస్ కాస్మొటిక్ చార్జీలు విడుదల చేయాలని మరియు అన్ని గిరిజన సంక్షేమ హాస్టల్ మరియు గిరిజన ఆశ్రమ పాఠశాల ల అబివృద్ధి కి ప్రతి హాస్టల్ కి మెనర్ రిపెరింగ్లకు కనీసం 5లక్షల రూపాయలు తగ్గకుండా ఇవ్వాలనీ డిమాండ్ చేయడం జరిగింది.వందశాతం ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు ఇచ్చి చేతులు దులుపుకుంటే సరిపోదని ఇప్పటికే గిరిజన సంక్షేమ హాస్టల్, గిరిజన ఆశ్రమ పాఠశాల బీజూవీ లు గత 5నెలలుగా అప్పులు తీసుకోచ్చి వడ్డీలు కట్టలేక వార్డెన్ లు భార్యల మెడలో వేన్న పూస్తెల తాడులు సైతం బ్యాంకుల్లో పెట్టి మరి హస్టళ్ళ నిర్వాహణ చేసి విద్యార్థుల కడుపు నింపి వారు పస్తులు వున్నారని ఆందోళన వ్యక్తం చేయడం జరిగినది.తక్షణమే గిరిజన సంక్షేమ హాస్టల్ గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థుల బకాయిలో వున్నా మెస్ కాస్మొటిక్ చార్జీలు విడుదల చేయాలని .గిరిజన విద్యార్థులు గా పుట్టడం పాపమా వందశాతం ఫలితాలు సాధించడం శాపమా? తక్షణమే బకాయిలో వున్న మెస్ కాస్మొటిక్ చార్జీలు విడుదల లేని పక్షంలో తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ శరత్ కార్యాలయం మంత్రి సితక్క కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారుఈ కార్యక్రమంలో .ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ నల్లగొండ డివిజన్ అధ్యక్షా కార్యదర్శులు ఎం.ఏ .సైఫ్ మారుపాక కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ కు స్థల పరిశీలన

భువనగిరి రూరల్ మే 25 ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలో రెడ్ క్రాస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి తో కలిసి ఆదివారం రెడ్ క్రాస్, బ్లడ్ బ్యాంక్ భవనాల నిర్మాణం కోసం స్థల పరిశీలన చేయడం జరిగింది.జిల్లా కమిటీ చైర్మన్ డాఖిగుర్రం లక్ష్మీ ్మనరసింహారెడ్డి మాట్లాడుతూ రెడ్ క్రాస్ సంస్థకు రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో సొంత భవనాలు ఉన్నాయని. పలుచోట్ల బ్లడ్ బ్యాంకులు కూడా ఉన్నాయన్నారు. యాదాద్రి జిల్లాలో రెడ్ క్రాస్ సంస్థ కు కార్యాలయంతో పాటు బ్లడ్ బ్యాంక్ లేక అత్యవసర సమయంలో రక్తం కావాల్సిన వారికి,తలసేమియా బాధితులకు సహాయ, సహకారాలు అందించడంలో ఇబ్బంది పడు తున్నామని తెలిపారు.ప్రభుత్వం స్థలం కేటాయించినట్టయితే రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో కార్యాలయ భవనం,బ్లడ్ బ్యాంక్ భవన నిర్మాణం చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుకు ప్రభుత్వం ద్వారా స్థలం కేటాయించేందుకు కృషి చేయాలని స్థానిక ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి ని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. జిల్లా ప్రజలకు బ్లడ్ బ్యాంక్ చాలా అవసరమని త్వరలోనే అందరికీ అందుబాటులో ఉండే స్థలాన్ని చూసి బ్లడ్ బ్యాంక్ నిర్మాణానికి స్థలం కేటాయించడానికి ప్రయత్నం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆవేస్ చిస్తీ,జిల్లా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ,డివిజన్ కమిటీ చైర్మన్ సద్ది వెంకట్ రెడ్డి,రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్.మహేందర్ రెడ్డి,జిల్లా కోశాధికారి డి.అంజయ్య,రెడ్ క్రాస్ జిల్లా కమిటీ సభ్యులు డాక్టర్.శేక్.హమీద్ పాశ,ప్రభాకర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేశ్,పక్కిర్ కొండల్ రెడ్డి,మహమ్మద్ ఇలియాస్,చల్ల గురుగుల రఘుబాబు,లయిాక్ అహ్మద్,పట్టణ కమిటీ చైర్మన్ ఎల్లంకి పురుషోత్తం రెడ్డి,కె.చంద్ర శేఖర్ బి.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

